జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 143 | హైదరాబాద్, మార్చి 12 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## మార్మోగిన శైవక్షేత్రాలు

### రాజన్నకు పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి





వేములవాడ,మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి దంపతులు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ పట్టువస్త్రాలు సమర్పించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం కుటుంబ సమేతంగా మంత్రి అల్లోల స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దీవెనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, కలెక్టర్ కృష్ణభాస్కర్, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణగా మారుతున్న తెలంగాణ



హైదరాబాద్, మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో పంటల దిగుబడి పెరిగాయి. ఈ ఏడాది వర్షాకాలం (ఖరీఫ్ సీజన్), యాసంగి (రబీ) సీజన్లతో కలిపి తెలంగాణలో 2.50 కోట్ల టన్నుల వరిధాన్యం దిగుబడి వస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రబీ సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో దిగుబడి కూడా అదే స్థాయిలో నమోదు కానున్నట్లు అంచనా. కాగా, వరి, పత్తి దిగుబడి కొంతమేర నిరాశ పరిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది పత్తి దిగుబడి కొంత నిరాశే మిగిల్చేలా కనిపిస్తోంది. దాదాపు 60.54 లక్షల ఎకరాల్లో వేసిన పత్తి దిగుబడి 42.05 లక్షల టన్నులకే పరిమితం కానుంది. గతేడాది ఇదే పత్తి పంటను 52.55 లక్షల ఎకరాల్లో వేసినప్పుడు 68.58 లక్షల దిగుబడి వచ్చింది. ఈ సారి సాగు విస్తీర్ణం పెంచినా.. దిగుబడి సుమారు 26 లక్షల టన్నులు తగ్గింది.దేశవ్యాప్తంగా ఈ ఏడాది కంది పంట దిగుబడి కూడా తగ్గిందనే చెప్పుకోవచ్చు. దేశంలో 48.20 లక్షల టన్నుల దిగుబడి సాధించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, అధిక వర్షాలు, వివిధ రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం తగ్గడంతో 38.80 లక్షల టన్నులకు మించి పంట పండలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎన్నడూ లేని విధంగా 4.17 లక్షల టన్నుల కందులు దిగుబడి వచ్చింది. గతేడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంట వద్దని.. కంది పంటను వేయాలని పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 10.86 లక్షల ఎకరాల్లో కంది పంటను సాగు చేశారు. 2020–21లో రెండు సీజన్లతో కలిపి వరి ఒక కోటీ 3 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. రెండు సీజన్లు కలిపి 40.72 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు చేయగా.. 153 శాతం అదనపు విస్తీర్ణం పెరిగింది. దీంతో ఒక కొత్త రికార్డు నమోదైంది. సాగు విస్తీర్ణం పెరగడంతో ధాన్యం దిగుబడి కూడా పెరగనుంది. దేశవ్యాప్తంగా 2020–21 నాటికి పంటల దిగుబడి ఈ క్రింది విధంగా ఉన్నాయి. బియ్యం 1,203 లక్షల టన్నులు, గోధుమలు 1,092 లక్షల టన్నులు, మొక్కజొన్న 301 లక్షల టన్నులు, పప్పు ధాన్యాలు 244 లక్షల టన్నులు, నూనెగింజలు 373 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది.



### పభుత్వ సంస్థలను కేంద్రం ప్రైవేటు పరం చేస్తోంది:ఎర్రబెల్లి

వరంగల్‌మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వ సంస్థలను కేంద్రం ప్రైవేటు పరం చేస్తోందని, దీనివల్ల రిజర్వేషన్లు గల్లంతవుతాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంపై కేంద్రం కక్షగట్టింది, ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఉపాధి హామీ పనిని వ్యవసాయానికి అనుసంధానం చేసేందుకు కేంద్రం అడ్డుకుంటోందని, ఉపాధి కూలీల సమస్యలు రాష్ట్రం పరిధిలోకి వస్తే తప్పక పరిష్కరిస్తామని ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు.

## కేటీఆర్ వాయిస్ లో మార్పు వస్తోందా..?

హైదరాబాద్, మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి:మా నాన్న చిరంజీవి అనుకోవడం.. ఏ కుమారుడికైనా మామూలే. ఇది రెగ్యులర్ ఫ్యామిలీస్ లో కామన్. మా నాన్న హీరో అనుకుంటారు. మా నాన్నే పవర్ ఫుల్ అనుకుంటారు. పెద్దైతున్న కొద్దీ.. మా నాన్నే కాదు.. చాలా మంది సూపర్ హీరోస్ ఉంటారు అనిపిస్తుంది. తర్వాత తర్వాత.. మా నాన్న కూడా అందరిలాంటి నాన్నేలే అనుకుంటారు. తర్వాత తర్వాత మా నాన్న ఎవరికీ ఎక్కువ కాదు.. నాకు తప్ప అనుకుంటారు. ఇంకొంత కాలం తప్ప.. నీదేంది మధ్యల లొల్లి అంటూ.. తండ్రిమీదే ఎగబడతారు. ఇది తండ్రీ కొడుకుల రిలేషన్. మామూలుగా కనిపించే ప్రేమానురాగాల్లో ఇలాంటివి కామన్.కానీ.. సీఎం కేసీఆర్ పై కేటీఆర్ కి ఉండే అభిమానం వేరు. ఎందుకంటే.. తండ్రి తెలంగాణ కోసం పోరాడుతుంటే.. కేటీఆర్ పక్కనే ఉన్నారు. తండ్రి వెనకాలే నడిచారు. తండ్రి పార్టీని డెవలప్ చేస్తుంటే తనే చూశారు.. వెనకాలే నడిచారు. అందుకే అప్పుడప్పుడూ.. మా నాన్నే తెలంగాణ తెచ్చారు అంటారు మినిస్టర్ కేటీఆర్. వన్ మ్యాన్ ఆర్మీలా తెచ్చారు.. ఆయన పోరాటం వల్లే తెలంగాణ వచ్చింది అని ఆ మధ్య అన్నారు. ఇది కామన్ గా తండ్రి మీద ఉన్న అభిమానంతో చెప్పిన మాటే.సీఎం కేసీఆర్ కూడా ఒక్కడ్ని పోరాడినా అంటారు. దానికి పెద్దగా అబ్జక్షన్ లు ఉండవు. తెలంగాణ కోసం ఎంతో మంది ఎన్నో పోరాటాలు చేశారు. కానీ.. అగ్రెసివ్ పోరాటం అంటే.. స్టూడెంట్స్ అండ్ కేసీఆర్ దే. సో.. క్రెడిట్ తన ఖాతాలో వేసుకోవాలని కేసీఆర్ ప్రయత్నాలు చేస్తారు.. క్రెడిట్ అంతా మా నాన్నకే ఇవ్వాలని కుమారుడు కేటీఆర్ కూడా అనుకుంటారు... అది మానవ సహజ లక్షణం.కానీ..




ఇప్పుడు మాట మారింది. మా నాన్న ఒక్కరి వల్లే తెలంగాణ వచ్చింది అని.. నేను అనను అంటున్నారు మినిస్టర్ కేటీఆర్. ఆ మాటని మెన్షన్ చేస్తున్నారు. అసలు ఆ మాట చెప్పకుండా మన అందరి వల్లే వచ్చింది.. మీ అందరి వల్లే వచ్చింది అంటే అయిపోద్ది. కానీ.. మా నాన్న ఒక్కరి వల్లే వచ్చింది అని నేను అనను.. అన్నారనే మాట ఇప్పుడు పెద్ద హాట్ టాపిక్ అయింది. కేటీఆర్ కి మినిస్టర్ నుంచి చీఫ్ మినిస్టర్ పదవి ఇవ్వలేదని కోపం ఉండే ఉంటుంది అనుకుంటున్నారు. సీఎం అవుదామనుకున్న కేటీఆర్ కలకి బ్రేకులేశారు కదా సీఎం కేసీఆర్.. సో.. ఆయనకి అంత క్రెడిట్ ఇచ్చి.. గొప్పగా చెప్పి.. నాకేం ఒరిగింది.. నన్ను అసలు పట్టించుకోను కూడా పట్టించుకోలేదు.. పైగా నన్ను సీఎం అన్న వారిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు అనే ఫీలింగ్ లో ఉన్నారేమో అనిపిస్తుంది అంటూ.. పొలిటికల్ సర్కిల్స్ లో డిస్కషన్లు చేస్తున్నారట.

## కొత్త నిబంధనలకు ఒకే: ఓటీటీపై కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ,మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి: సోషల్ మీడియా సహా ఓటీటీ మాధ్యమాలకు సంబంధించి కొత్త నియమ నిబంధనల పట్ల డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించిందని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్ అన్నారు. గురువారం డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్‌తో నిర్వహించిన సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నూతన నిబంధనలకు సంబంధించి డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ నుంచి కొన్ని ప్రతిపాదనలు, సూచనలు తమకు అందాయని, వాటిని తాము పరిగణలోకి తీసుకున్నామని, త్వరలోనే వీటిపై ఓ నిర్ణయానికి వస్తామని ప్రకాష్ జావడేకర్ అన్నారు.

సామాజిక మాధ్యమాలను కట్టడి చేసే కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. కొత్త నియమావళి ప్రకారం.. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికి భంగం కలిగించే వ్యాఖ్యలను 24 గంటల్లో తొలగించడంతో పాటు.. వాటిని మొదటిగా చేసిన వ్యక్తి ఎవరో గుర్తించాల్సిన బాధ్యత సోషల్ మీడియా సంస్థలదే. అలాగే, నెట్‌ఫ్లిక్స్ వంటి ఓటీటీలను నియంత్రించే నిబంధనలను కూడా కేంద్రం రూపొందించింది. డిజిటల్ మీడియాలో పారదర్శకత, జవాబుదారీ తనం




లోపించడం.. వినియోగదారుల హక్కులపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో సంబంధిత వర్గాలన్నింటితో చర్చలు జరిపి ఈ నియమావళిని రూపొందించినట్టు కేంద్ర మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జావడేకర్ కొద్ది రోజుల క్రితం తెలిపారు. అయితే సోషల్ మీడియా సంస్థలు భారత దేశంలో వ్యాపారం చేయడాన్ని, లాభాలు ఆర్జించడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పార్టీ బలోపేతానికి కమిటీలే కీలకం:షర్మిల



హైదరాబాద్,మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి: పార్టీ బలోపేతంపై వైఎస్ షర్మిల దృష్టిసారించారు. లోటస్‌పాండ్‌లో ముఖ్య అనుచరులతో ఆమె సమావేశమయ్యారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కమిటీలే కీలకమని చెప్పారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో ముగ్గురితో కమిటీ నియామించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ముగ్గురు కమిటీ సభ్యుల ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. కమిటీ వ్యవహారాల బాధ్యతను పిట్టారాంరెడ్డికి అప్పగించామని తెలిపారు. ఈ నెల 16లోపు కమిటీ సభ్యుల నియామకం పూర్తి చేస్తామని షర్మిల పేర్కొన్నారు. పార్టీ ఏర్పాటుపై దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి అభిమానులతో సన్నిహితులతో షర్మిల భేటీ అవుతున్నారు. పార్టీ నిర్మాణంపై వారి నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నారు.



# సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు















## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి:అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ నేతృత్వంలో స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో 10 03 2021 నాడు ఘనంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీ వనమా ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు విశిష్ట అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ పర్సనల్ శ్రీ ఎ ఆనంద్ రావు మాట్లాడుతూ ఈ రోజున మహిళలు అందరూ అన్ని రంగాలలో అనగా విద్య వైజ్ఞానిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో ఉన్నత స్థానాల్లో నిలిచిన అభివృద్ధి పథంలో సాగుతున్నారు అంటే అది బాబాసాహెబ్ భారతరత్న అంబేద్కర్ తన అపరిమిత మేధాశక్తితో రచించిన భారత రాజ్యాంగంలో మహిళల కూడా రిజర్వేషన్లను కల్పించడమే నని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.గౌరవ అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కరి వేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని బృహత్తర లక్ష్యంతో ఎస్ జి టి యు యూనియన్ అగ్రగామిగా క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తమ సంఘం యొక్క పోరాట పటిమను చూసి ఇటీవల స్వయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ మరియు మున్సిపల్ శాఖ మాత్యులు శ్రీ కేటీఆర్ తమ రాష్ట్ర నాయకత్వాన్ని స్వయంగా పిలిచి సమస్యలపై రెండు గంటల చర్చించి తమ డిమాండ్లను పరిష్కరిస్తామని ఖచ్చితమైన హామీ ఇవ్వడం అభినందనీయమని మా సంఘం తరఫున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్న జిల్లా అధ్యక్షులు మద్దెల శివకుమార్ ఎంతో అభినందనీయులని ప్రశంసించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి స్వరూప భవాని స్వాగత వచనాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది తొలుత కార్యక్రమ ప్రారంభంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని శ్రీమతి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.ప్రముఖ కళాకారులు ఆ ల్లి శంకర్ మరియు మద్దెల శివ కుమార్ లు ఆలపించిన మహిళల గొప్పదనాన్ని తెలిపే మధుర గీతాలు ,సభను ఎంతో అలరించాయి అనంతరం వివిధ రంగాల నుండి విశిష్ట సేవలు అందించిన మహిళలను విద్యా రంగం నుండి శ్రీమతి సులోచనారాణి శ్రీమతి స్వరూప భవాని వైద్య రంగం నుండి శ్రీమతి డాక్టర్ మద్దెల రాజ్యలక్ష్మి సింగరేణి సేవా సమితి నుండి శ్రీమతి సుమ భాను సామాజిక సేవా రంగం నుండి మద్దెల వెంకటమ్మ బడి కల పుష్పలత కొదురుపాక మీనాక్షి రాజకుమారి కళారంగం నుండి శ్రీ మారపాక కృష్ణస్వామి ఆ ల్లి శంకర్ టి ధనరాజ్ పెయింటర్ ప్రభాకర్ సౌండ్ ఇంజనీర్ సుబా కర్ తదితరులను పూలమాలలు శాలువాలతో మెమొంటో లతో ఘనంగా సత్కరించి అభినందించారు తదనంతరం ముఖ్య అతిథులను గౌరవ అతిథులను కూడా ఘనంగా స ్ త ్ ్క రి ం చి అభినందించారు.చివరిగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.లిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే శ్రీ వనమా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతాలక్ష్మి సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ శ్రీ ఏ ఆనందరావు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ గొల్లపల్లి దయానంద రావు రైఫిల్ సినిమా దర్శక నిర్మాత శ్రీ వెంకట్ రా మల్లలి లి%ూ+ుఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీక రి వేద మహిపాల్ రెడ్డి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ డి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర నాయకులు స్వరూప్ కుమార్ లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు కార్యక్రమం రూపశిల్పి మద్దెల శివ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి కె స్వరూప భవాని ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు %వీజువూ% రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎస్కే దస్తగిరి అశోక్ చౌహాన్ డాక్టర్ మద్దెల రాజ్యలక్ష్మిలి లిఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీమతి సులోచనారాణి ప్రముఖ సంగీత దర్శకులు మా రపాక కృష్ణస్వామి సింగర్ ఆఫ్ సింగరేణి అపర బాలు ఆ ల్లి శంకర్ సినీ నటులు టి ధనరాజ్ ప్రముఖ పెయింటర్ మరియు కారికేచర్ అంతోటి ప్రభాకర్ ప్రముఖ సౌండ్ ఇంజనీర్ మరియు దర్శకులు శ్రీ సుబా కర్ సామాజిక సేవకురాలు మద్దెల వెంకటమ్మ సింగరేణి సేవా సమితి సభ్యులు శ్రీమతి సుమ భాను బడి కల పుష్పలత కొదురుపాక మీనాక్షి రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**మద్దెల శివ కుమార్ ఎం ఏ బిఈడి**





## లింగమయ్య గుట్టపై స్వయం భూ లింగాన్ని దర్శించుకున్న బిజెపినేతలు

బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజా పాలన : గుట్టపై ఉన్న గుహాలో కొలువై ఉన్న స్వయంభూ లింగానికి అభిషేకం దర్శనం. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ శ్రీ మహా శివరాత్రి సందర్భంగా గురువారం నాడు కుర్మలగూడ గ్రామంలో ఉన్న లింగమయ్య గుట్టపై గుహాలో కొలువై ఉన్న స్వయంభూ లింగానికి అభిషేకం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు,కడారి జంగయ్య యాదవ్, బడంగ్ పేట కార్పోరేషన్ కార్పొరేటర్లు నిమ్మల సునీతాశ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, గుడెపు ఇంద్రాసేన, పద్మ ఐలయ్య యాదవ్, రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, అనితాప్రభాకర్, రమాదేవి శ్రీనివాస్, దడిగె శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, మంత్రి మహేష్ ముదిరాజ్,నిమ్మల రవికాంత్ గౌడ్ సహా పోరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు రాళ్లగుడెం రామకృష్ణారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, పాల్వాయి లక్ష్మణ్, శ్రీధర్, ప్రణీత్, బంగారి బాలు, అరవింద్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, లింగం, శ్రీనివాస్, లాలం కొండల్, గౌడ్, నర్సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి పర్వదినాన మొక్కులు చెల్లించుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ శ్రావణి



జగిత్యాల, మార్చి 11 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణిప్రవీన్ దంపతులు శ్రీ గుట్ట రాజేశ్వరస్వామిని మార్కేండయ్యా వివిధ శివ అలయాలను దర్శనం చేసుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలే లత శంకర్ కూతురు పద్మ శేఖర్ అల్లెపు గంగ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం కేసీఆర్

### తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11 ( ప్రజా పాలన ) : తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందని తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ అభ్యర్థి రమణ విమర్శించారు. గురువారం మున్సిపల్ పరిధిలోని క్లబ్ వేడుక వేదికలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ప్రచారాన్ని జిల్లా అధ్యక్షుడు సుభాష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిర్వహించామని గుర్తుచేశారు. పార్టీ గుర్తుతో పోటీ చేసే ఎన్నికలు కావని, అభ్యర్థి పేరుతో పోటీ చేసే ఎన్నికలని పేర్కొన్నారు. కష్టసుఖాల్లో ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించే నాయకుని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం కేసీఆర్ ను విమర్శించారు. రైతు శ్రేయస్సు కోరి రైతు బీమా పథకాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టామని అన్నారు. నిరుపేదలు పేదల బతుకులు బాగు చేసే పార్టీ టిడిపి అని ఘంటా పథంగా చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ధరల నియంత్రణ అదుపు చేయలేక చేతులెత్తేసిన చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ లను జిఎస్టిలో కలిపి ఉంటే ధరలు అదుపులోకి వచ్చేవని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జానకిరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ నాయకులు దివాకర్ నరసింహులు సిరాజుద్దీన్ బాబా ఖాన్ అర్జున్ రెడ్డి శేఖర్ యాదవ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓం నమశ్శివాయః

### భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు శివ నామస్మరణతో మార్మోగిన గోదావరి తీరం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చ్ 11 , ప్రజా పాలన :శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని దవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కలియుగ ఆది దంపతులు శివున్ని స్మరిస్తూ దేవాలయాల్లో ఓం నమశ్శివాయః నినాదాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయం, సారంగాపూర్ మండలం లోని కదిరి పాపహరేశ్వర స్వామి ఆలయం, చెన్నూరు లోని వేలాల మల్లన్న జాతరకు భక్తులు భారీ ఎత్తున పోటెత్తారు. మహాశివరాత్రి వేడుకల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి చోటు లేకుండా ఆలయ కమిటీలు , అధికారులు , పోలీసులు సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఆలయాలకు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందుగానే గ్రహించిన అధికారులు భక్తులకు తగిన ఏర్పాట్లనుచేశారు. అయితే మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి తీరంలో స్నాన ఘట్టాలకు సంబంధించిన ఏర్పాట్ల పై త్రాగు నీటి వసతి పై స్థానిక భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. బారతీయ జనతా పార్టీ నాయకులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

జాతరను తలపించిన గోదావరి తీరాలు

శివరాత్రి పర్వదినం నాడు గోదావరి లో పుణ్య స్నానం ఆచరించడం అక్కడే ఇసుకతో శివలింగాలను చేసి పూలు, పండ్లు సమర్పించడం, టెంకాయ కొట్టి మొక్కు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో జిల్లావ్యాప్తంగా గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల్లో భక్తుల తాకిడితో జనసంద్రంగా మారాయి. గోదావరి రేవులన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఎటు చూసినా కనుచూపుమేర గోదావరికి ఇరువైపులా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అక్కడే మొక్కులు తీర్చుకోవడం కనిపించింది.

శివసత్తుల పూనకాలు

గోదావరి తీర పరిసర ప్రాంతాల్లో స్నానఘట్టాల వద్ద శివసత్తుల పూనకాలు ప్రత్యేకత అని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా జన్నారం మండలం కలమడుగు , తపాలాపూర్, తిమ్మాపూర్ , హాజీపూర్ మండలంలోని ముల్కల, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి పరిసర ప్రాంతాల్లో శివసత్తుల పూనకాలు కనిపించాయి. గోదావరికి పుణ్య స్నానానికి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివసత్తులు చెప్పేది శోధి ని భక్తిశ్రద్ధలతో ఆలకించారు. వచ్చే శివరాత్రి వరకు తమను చల్లగా చూడాలని పేర్కొన్నారు. గురువారం రాత్రి జాగారం చేసే భక్తులు శుక్రవారం ఉదయం శివుడికి నైవేద్యం సమర్పించి బక్తి భావాన్ని చాటుకున్నారు.

# తెలంగాణ ప్రజలందరికీ బంగారు తెలంగాణ ఏర్పడలేదని....ఆవేదన







బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజాపాలన : తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ఉద్యమకారులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, తెలంగాణ ప్రజలందరూ బంగారు తెలంగాణ ఏర్పడలేదని ప్రజలందరూ ఆకాంక్షల ఆవేదనకు చెందారనీ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సి. కె. ఆర్, కె. టి. ఆర్ ఫంక్షన్ లో నియోజకవర్గం ఎమ్మెల్సీ (మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి), ఎన్నికలకు కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ హాజరై, అనంతరం ఆయన మాట్లాడుతూ..... 1969 సం... నుండి తెలంగాణ ఉద్యమకారులు వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి లో ఉన్నాయని ఎప్పుడైనా ఆరా తీశారునీ కెసిఆర్ ను ప్రశ్నించారు. నిరుద్యోగులకు తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రతి ఇంటికి ఉద్యోగం వస్తుందని అంచనా వేసుకున్న వారి కల్లలు నీరుగార్చారు. ఏడు సంవత్సరాల యింది దొరల కుటుంబ పరిపాలన తెలంగాణ లో సాగుతుందిని ఆగ్రహంతో అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ఎక్కడ రాలేదు....? ఎవరికి రాలేదు....? ఉద్యోగాలు వచ్చినవి కల్వకుంట్ల కుటుంబంలో కెసిఆర్ కు తనయుడుకు కూతురు కు అల్లునికి వారి బంధువులకు ఈ తెలంగాణ అప్పగించడం నీకు తగునా అని యావత్ తెలంగాణ ప్రజలందరూ హెచ్చరిస్తున్నారు అని ముక్తకంఠం తో అన్నారు. . ప్రపంచంలోనీ భారతదేశానికి గొప్ప స్థానం రావడం అంటే మన ప్రధానవ ంత్రి నరేంద్ర మోడీ ఘనత అని కొనియాడారు. కరోనా మహమ్మారి వ్యాధి కి వ్యాక్సిన్ మనదేశంలో తయారు కావడం వల్ల గొప్ప సైంటిస్టులు ఉన్నారని చెప్పుకోవచ్చనీ బిజెపి పార్టీకి గర్వకారణ చెప్పారు. ఇంకా మీ ఆటలు సాగవు... సెవెన్ స్టార్ ఫామ్ హౌస్ బద్దలు అవుతుందని హెచ్చరించారు. స్కూల్, కాలేజీ, విద్యార్థులు జీవితాలను నాశనం పట్టించారని ప్రతి జిల్లా ప్రజలు అంటున్నారని గర్జించారు. పట్టభద్రులరా మీ సమస్యలను, నిరుద్యోగులు ఉపాధ్యాయుల పిఆర్సి, అదేవిధంగా కార్మికులకు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు ఎల్లవేళలా పుష్కలంగా ఉంటాయని హామీ ఇచ్చారు. 10 కోట్ల ప్రజలకు వంట గ్యాస్, 11 కోట్ల మందికి పేదలకు మరుగుదొడ్లు, 40 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు, ప్రజల క్షేమం ఆలోచించే పార్టీ బిజెపి. రామచంద్ర రావుకు ఓటేసి మొదటి ప్రాధాన్యత అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కానీ కార్యకర్తలకు చిన్న సందేశం తరుణ్ చుగ్ మాటల్లో విధానాల్లో భారత్ మాతా కి జై జై లు అని ఒకరికొకరు చెవులుకొరుక్కున్నారు. తెలుగు లో అనువాదం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బోర్డు సభ్యులు పేరాల శేఖర్ రావు, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు గొప్ప భాష, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి సుగుణాకర్ రావు, రాష్ట్ర నాయకుడు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సింగిల్విండో కోలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకు పల్లి వెంకటరెడ్డి, పెండ్యాల నరసింహ్మా, రాజశేఖర్, జంగయ్య యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, మీర్ పేట కార్పొరేషన్ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, వివిధ రంగాల్లో ప్రజా ప్రతినిధులు, మహిళా మణులు, అభిమానులు కార్యకర్తలు యువకులు కాలనీవాసులు పెద్దలు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.



# మోసాగాళ్ల మాటలు

# నమ్మొద్దు: అమరనేని నర్సగౌడ్

ఖమ్మం మార్చి11 ప్రజాపాలన ప్రతినిధి :ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్ట భద్రుల ఓట్లు కొల్లగొట్టేందుకు మాయ మాటలు చెప్పే మోసాగాళ్ళు వస్తున్నారు జాగ్రత్తగా ఉండాలని మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అమరనేని నర్సా గౌడ్ కోరారు.ఖమ్మంలో గురువారం జరిగిన మీడియా సమావేశం లో అయన మాట్లాడుతు నల్గొండ,ఖమ్మం. వరంగల్ జిల్లా ల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చెరుకు సుధాకర్ కు ఓటు వేయటం వలన తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని అన్నారు. నిరుద్యోగులకు, పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందనే ఆకాంక్షతోనే సకల జనులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. భౌగోళిక తెలంగాణ వచ్చినప్పటికీ, సామాజిక తెలంగాణ రాలేదని పైగా, వలస పాలకుల కన్నా దారుణంగా నేడు మనదైన తెలంగాణలో ప్రశ్నించినందుకు కేసులు, పోలీసుల దాడులు, జైలుకు తరలించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఒక ఆశయంతో సాగిన తెలంగాణ ఉద్యమంలో డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రధాన పాత్రను పోషించారనీ, బడుగు, బలహీన వర్గాల సాధికారతకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.

అధికారులకు, టీఆర్ఎస్ నాయకులకు సంచులు మోసినవారు సోషల్ మీడియాలో చేస్తున్న హడావుడి వల్ల ఒరిగేదేమీ ఉండదని స్పష్టం చేశారు. బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా, ఒక బీసీ వ్యక్తిగా డాక్టర్ చెరుకు సుధాకర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్న నేపథ్యంలో సిపిఐ ,సిపిఎం, న్యూ డెమోక్రసీ వంటి కమ్యూనిస్టులు ఎవరి పక్షం నిలబడ్డారో ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.

టిఆర్ఎస్, బిజెపి వంటి ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నటువంటి అభ్యర్థి డాక్టర్ చెరుకు సుధాకర్ కాదని, ఆయన సకలజనులకు ప్రతినిధి అని పేర్కొన్నారు.

చట్టసభలలో ఒక్క బీసీను అడుగుపెట్టనీయకుండా అనేకమందిని బరిలోకి దింపిన కుట్రను గమనించి, అధికారులు ,పెట్టుబడిదారులను చెంపదెబ్బ కొట్టేవిధంగా, మొదటి ప్రాధాన్యత ఓటుతోనే డాక్టర్ చెరుకు సుధాకర్ ని శాసనమండలిలో ప్రవేశించే విధంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులు, పట్టభద్రులు, మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, అందరూ డాక్టర్ చెరుకు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. తెలంగాణ ఇంటి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక త్యాగాలతో, కష్ట నష్టాలను ఎదుర్కొని, నిరంతరం ప్రజా క్షేత్రంలో ప్రజల సమస్యల సాధనకు కృషి చేస్తున్న డాక్టర్ చెరుకు సుధాకర్ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి, గెలిపించాలన్నారు.

సమావేశంలో మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి రాగుల సిద్ధిరాములు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అనిల్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రామారావు గౌడ్, బద్రు నాయక్, వల్లెపు సోమరాజు, తీగల రాము మరియు తెలంగాణ ఇంటి పార్టీ నాయకులు కల్వకుంట్ల లత, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, వడిత్య రాజేష్, మొహమ్మద్ ఖాన్, షేక్ నాగుల్మీరా, ఇరిగి ఉజ్వల, బైరం వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# భారీగా పెరుగుతున్న చికెన్ ధరలు



**విజయవాడ, మార్చి 11, (ప్రజాపాలన) :** ఏపీలో చికెన్ రేట్లు కొండెక్కాయి. వారం రోజులుగా ధరలు ఒక్కసారిగా పెరుగుతూ వస్తున్నాయి. తాజా రేట్లు చూస్తే.. కిలో రూ.200 దాటింది. రాష్ట్రంలో కొన్నిచోట్ల రూ.220కు చేరింది. జనవరిలో చికెన్ ధర కిలో రూ.120కి పడిపోతే.. ఫిబ్రవరిలో రూ. 150లోపుకు చేరింది. గత 2 నెలల్లో బాయిలర్ కోళ్ల ఫామ్ గేట్ రేటు కిలో రూ.75 నుంచి రూ.85 మాత్రమే పలికింది. ఈ నెల మొదటి వారంలో కిలో రూ.100 దాకా ఉండగా.. ప్రస్తుతం రూ.115కు చేరింది. గత మూడు నెలల్లో బర్డ్ ఫ్లూ భయంతో చికెన్ ధరలు పడిపోగా.. బర్డ్ ఫ్లూ వ్యాప్తి తగ్గడంతో చికెన్ వినియోగం పెరుగుతోంది. మరోవైపు కరోనా ప్రభావం కూడా ఓ కారణంగా చెబుతున్నారు. సెకండ్ వేవ్‌తో చికెన్ వాడకం పెరుగుతోంది.శివరాత్రి తర్వాత చికెన్ ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండ ప్రభావం చూపుతుండటంతో వేసవిలో ఫౌల్ట్రీల నిర్వహరణ కష్టంగా మారి, ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కోడి గుడ్ల ధరలు స్థిరంగానే ఉన్నాయి. 100 గుడ్ల ధర హోల్‌సేల్‌గా రూ.400 ఉండగా.. డజను ధర రూ.60 పలుకుతోంది. వేసవిలో వేడి వాతావరణం వల్ల ఫౌల్ట్రీ ఉత్పత్తులు తగ్గి, ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

# ఉగాది రోజున వాలంటీర్లకు అవార్డులు

**విజయవాడ, మార్చి 11, (ప్రజా పాలన ప్రతినిధి) :** ఏపీలో ఉగాది రోజున గ్రామ,వార్డ్ వాలంటీర్ల సేవలకు జగన్ సర్కార్ అవార్డులు అందజేయనుంది. మూడు కేటగిరీల్లో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులతో గౌరవించనున్నారు. ఈ సత్కార కార్యక్రమాలపై ముఖ్యమంత్రి జగన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వాలంటీర్లకు ఇచ్చే ప్రసంశా పత్రం, మెడల్, బ్యాడ్జి, శాలువాలను పరిశీలించారు. వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా ఇంకా ఏమి చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సేవలకు గుర్తింపుగా మూడు కేటగిరీల్లో మొత్తం 2,22,900 మంది గ్రామ, వార్డు వాలంటీర్లను అవార్డులతో సత్కరించాలని నిర్ణయించారు. ఉగాది నుంచి ప్రతి జిల్లాలో రోజూ ఒక నియోజవర్గంలో వాలంటీర్లకు అవార్డులు, సత్కార కార్యక్రమాలను నిర్వహించాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో ఎన్ని నియోజకవర్గాలుంటే అన్ని రోజుల ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని.. ఈ కార్యక్రమాల్లో మంత్రులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆదేశించారు.రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో తాను ఈ కార్యక్రమాల్లో పాల్గొంటానని చెప్పారు. వచ్చే నెల 13న ఉగాది రోజున రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభిస్తారుమొత్తం మూడు కేటగిరీల్లో అవార్డులు, రివార్డులు అందజేయనున్నారు. మొదటి కేటగిరీలో 2,18,115 మంది వాలంటీర్లకు 'సేవా మిత్ర' అవార్డు అందజేస్తారు. ఎలాంటి ఫిర్యాదు లేకుండా ఏడాదికిపైగా సేవలందించినవారికి అవార్డుకు ఎంపిక చేస్తారు. వీరికి రూ.10 వేలు నగదు, ప్రసంశా పత్రం, శాలువా, బ్యాడ్జితో సత్కరించనున్నారు. రెండో కేటగిరీలో 4000 మంది వాలంటీర్లకు 'సేవా రత్న'అవార్డు ఇస్తారు. ఇంటింటి సర్వే, పింఛన్ల పంపిణీ, ఇంటివద్దకే డెలివరీ, పెన్షన్ కార్డు, రైస్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డులు మంజూరు చేయించడం వంటి కార్యక్రమాల్లో చూపిన సమర్థత ఆధారంగా ఎంపిక చేస్తారు. ప్రతి మండలంలో ఐదుగురు చొప్పున, మున్సిపాలిటీల్లో ఐదుగురు చొప్పున, కార్పొరేషన్లలో పది మంది చొప్పున మొత్తం 4,000 మంది వాలంటీర్లను 'సేవా రత్న' అవార్డులకు ఎంపిక చేస్తారు. వీరికి రూ.20 వేలు నగదు, సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జి, మెడల్‌తో సత్కరించనున్నారు. మూడో కేటగిరీలో 875 మంది వాలంటీర్లకు 'సేవా వజ్ర'అవార్డు ఇస్తారు. ఇంటింటి సర్వే, పింఛన్ల పంపిణీ, ఇంటివద్దకే డెలివరీ, పెన్షన్ కార్డు, రైస్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డులు మంజూరు చేయించడం వంటి కార్యక్రమాల్లో చూపిన సమర్థత ఆధారంగా అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదుగురు చొప్పున 875 మంది వలంటీర్లను 'సేవా వజ్ర' అవార్డుకు ఎంపిక చేస్తారు. వీరిని రూ.30 వేల నగదు, సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జి, మెడల్‌తో సత్కరించనున్నారు.

# టీడీపీ..ఇక్కడ ఛాన్స్... ఉందా?

**విజయవాడ, మార్చి 11 (ప్రజాపాలన ప్రతినిధి) :** ఏపీలో పల్లె తీర్పు ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి పట్టణ తీర్పుపైనే ఉంది. మార్చి 10న ఏపీలో 12 కార్పొరేషన్లతో పాటు 75 నగర పంచాయతీలు / మున్సిపాల్టీలకు ఎన్నికలు జరిగాయి. పట్టణాల్లో ప్రభుత్వంతో పాటు అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత క్యాష్ చేసుకుని 50 శాతం స్థానాలలో తప్పకుండా గెలుస్తామన్న ధీమా టీడీపీ నేతలకు ఉంది. వీళ్ల ఆశలు ఎలా ? ఉన్నా వాస్తవంగా టీడీపీకి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంత సీన్ ఉందా ? అని వాస్తవ పరిస్థితులు బేరీజు వేసుకుంటే టీడీపీ సింగిల్ డిజిట్ మున్సిపాల్టీలు దక్కించుకుంటేనే గొప్ప అన్నట్టుగా పరిస్థితి ఉంది.ఉన్నంతలో శ్రీకాకుళం జిల్లాతో పాటు రాజధాని జిల్లాలు అయిన కృష్ణా, గుంటూరు జిల్లాలలో మాత్రమే టీడీపీకి కాస్తో కూస్తో ఆశలు ఉన్నాయి. ఇక వైసీపీ ఎమ్మెల్యేలు ఎక్కడైనా వీక్‌గా ఉన్న చోట పైకి ఆశలు ఉన్నా రేపటి రోజున ఫలితాల్లో దానిని టీడీపీ క్యాష్ చేసుకుంటుందా ? అన్నది కూడా డౌటే. టీడీపీకి ఆశలు ఉన్న స్థానాలు ఆ పార్టీ నేతల లెక్కల ప్రకారం ఏకంగా 35 నుంచి 40 వరకు ఉన్నా అవన్నీ కలలే అనుకోవాలి. శ్రీకాకుళం ఎన్నికలు జరిగే మున్సిపాల్టీల్లో ఇచ్ఛాపురం, పలాసలో కాస్త ఆశలు ఉన్నాయివిశాఖపట్నం జిల్లాలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు నియోజకవర్గం నర్సీపట్నంలో ఆశలు ఉన్నాయంటున్నారు. ఇక తూర్పు గోదావరిలో మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప నియోజకవర్గం పెద్దాపురంలో ఛాన్స్ ఉంటే ఉండొచ్చని అంచనా. ఇక పశ్చిమ గోదావరిలో నిడదవోలుపై కలలు కంటోంది. కృష్ణాలో నందిగామ, ఉయ్యూరు, పెడన లాంటి చోట్ల ఎక్కువ నమ్మకాలు ఉన్నాయి. ఇక అమరావతి జిల్లా గుంటూరులో తెనాలి, చిలకలూరిపేట, రేపల్లె ఈ మూడు చోట్ల టీడీపీకి హోప్ ఉంది. ప్రకాశంలో అద్దంకి ఒక్కటి మాత్రమే గెలిచే అవకాశం ఉంది.ఇక కడప, కర్నూలు గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. టీడీపీ మాత్రం ప్రొద్దుటూరు లాంటి చోట్ల పగటి కలలు కంటున్నట్టే ఉంది. చిత్తూరులో నగరి నియోజకవర్గంలో పుత్తూరులో టీడీపీ కొంత టఫ్ ఫైట్ ఇవ్వొచ్చు. ఇక అనంతపురంలో హిందూపురం, తాడిపత్రి, కళ్యాణదుర్గం లాంటి చోట్ల గట్టి పోటీలో అయినా గెలుస్తామన్న ఆశలు టీడీపీకి ఉన్నాయి. అయితే గ్రౌండ్ లెవెల్లో టీడీపీ డబుల్ డిజిట్ సాధిస్తేనే చాలా గ్రేట్ అనిపించే వాతావరణం ఉంది. ఈనెల 14వ తేదీన టీడీపీ ఎన్ని మున్సిపాలిటీలు గెలుస్తుందన్నది తేలనుంది.

# ప్రతి ముగ్గురిలో ఒకరికి లైంగిక వేధింపులు

**న్యూఢిల్లీ, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** యూనియన్ హెల్త్ ఏజెన్సీ పార్ట్నర్స్ తో కలిసి కొత్త స్టడీ చేశారు. దీని ద్వారా తెలిసింది ఏమిటంటే ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఫిజికల్ లేదా సెక్సువల్ హింసకి గురి అవుతున్నారు. 2010 నుండి 2018 సంవత్సరం వరకూ ఈ రిజల్ట్స్ ని లెక్కించారు. అయితే ఈ స్టడీస్ ప్రకారం ఎక్కువగా మహిళలు గృహ హింస కి గురవుతున్నట్టు కనబడుతోంది.చాలా ప్రదేశాల లో ఇది చోటు చేసుకుంటోంది. ప్రతి దేశంలోనూ కూడా ఈ దాడులు ఎక్కువ గానే ఉంటున్నాయి. చాలా మంది మహిళలు మరియు వాళ్ళ కుటుంబాలు వీటి వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ ఏమన్నారంటే..? కరోనా నేపథ్యం లో ఇది మరింత పెరిగిందని అన్నారు.నుంచి చిఊూ చేసిన ఈ పరిశోధన లో మహిళలని పార్ట్నర్స్ హింస చేయడం మాత్రమే కాకుండా ఇతరులు కూడా లైంగిక హింస ఎక్కువగా మహిళల పై చేస్తున్నట్టు చెప్పింది. 736 మిలియన్ స్త్రీలు ఇటువంటి వాటికి గురవుతున్నట్లు తెలిపింది.అదే మనం విశ్వమంతటా చూస్తే పార్ట్నర్స్ మరియు పార్ట్నర్ కాని వాళ్ళు సెక్సువల్ దాడులని చేస్తున్నట్టు? పైగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఇటువంటి వాటికి గురవుతున్నారని సెక్సువల్ అండ్ రేప్రొడ్యాక్టీవ్ హెల్త్ అండ్ రీసెర్చ్ యూనిట్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళల పై హింస భాగస్వామి లేదా ఇతరులు చేసేది చూస్తే?ఇది 646 మిలియన్ మందిని ప్రభావితం చేస్తుందని తెలిపింది. 6 శాతం మహిళలు పార్ట్నర్స్ చేత కాకుండా ఇతరుల చేత లైంగిక వేధింపులకు గురవుతున్నట్టు తెలుస్తోంది.

# మహారాష్ట్రలో ఏం మాయ చేస్తారో

**ముంబై, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** మహారాష్ట్రలో పార్టీకి పూర్వ వైభవం సాధించేందుకు హస్తం పార్టీ అధిష్టానం చర్యలు చేపట్టింది. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు, మున్ముందు జరగనున్న వివిధ ఎన్నికల్లో పార్టీని విజయపథాన నడిపించేందుకు పార్టీ కేంద్ర నాయకత్వం ముందడుగు వేసింది. ఇందులో భాగంగా ప్రస్తుత పీసీసీ చీఫ్ బాలాసాహెబ్ థోరట్ స్థానంలో నూతన సారథిగా నానా పటోల్ ను నియమించింది. ప్రస్తుత మహారాష్ట్ర సంకీర్ణ సర్కారులో శాసనసభ స్పీకరుగా ఆయన కీలకస్థానంలో ఉన్నారు. ఇందుకోసం ఆయన సభాపతి పదవికి రాజీనామా చేసి కొత్త బాధ్యతలు చేపట్టారు. అంతర్గత కలహాలను సర్దుబాటు చేసి, పార్టీని సమన్వయంతో ఒక్కతాటిపై నడిపే కీలక బాధ్యతను తన భుజాలపై వేసుకున్నారు.ఒకప్పుడు ఈ పశ్చిమ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఉన్న హస్తం పార్టీ ప్రస్తుత పరిస్థితి దయనీయంగా ఉంది. 1999 నుంచి 2014 వరకు వరుసగా పార్టీ అధికారంలో కొనసాగింది. ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన హస్తం పార్టీ శరద్ పవార్ నాయకత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్ సీ పీ)మద్దతుతో పదిహేనేళ్లపాటు చక్రం తిప్పింది. విలాస్రావు దేశ్ ముఖ్, సుశీల్ కుమార్ షిండే, అశోక్ చవాన్, ప్రధ్వీరాజ్ చవాన్ వంటి కాంగ్రెస్ దిగ్గజాలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు. 2014లో మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ దేశవ్యాప్తంగా విజయకేతనం ఎగురవేసింది. ఆ ప్రభావం మహారాష్ట్రపైనా పడింది. ఆ ఏడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా–శివసేన కూటమి విజయ దుందుభి మోగించింది. 2019 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ కూటమి విజయ కేతనం ఎగురవేసింది. తరవాత భాజపా–శివసేన మధ్య విభేదాలతో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్, కాంగ్రెస్ భాగస్వామ్యంతో సంకీర్ణ సర్కారు ఆవిర్భవించిందిసంకీర్ణ సర్కారులో తనకు తగిన భాగస్వామ్యం లభించలేదన్న భావన కాంగ్రెస్ శ్రేణుల్లో ఉంది. సీఎం పదవి శివసేనకు, డిప్యూటీ సీఎం పదవులు నేషనలిస్ట్ కాంగ్రెస్ కు దక్కాయి. స్పీకర్ పదవితో కాంగ్రెస్ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పార్టీకి చెందిన మాజీ సీఎం అశోక్ చవాన్ వంటి వారు సైతం మంత్రి పదవికే పరిమితమయ్యారు. 2019 లోక్సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాలను శాసించిన పార్టీ నాలుగో స్థానానికి పరిమితమైంది. మొత్తం 48 పార్లమెంటు సీట్లకు ఒకే ఒక స్థానంలో నెగ్గింది. పార్టీ నుంచి విడిపోయిన పవార్ సారథ్యంలోని పార్టీ నాలుగు సీట్లు గెలుచుకోవడం గమనించదగ్గ విషయం. అసెంబ్లీ ఎన్నికల్లోనూ నాలుగో స్థానానికి పరిమితమైంది. భాజపా 105, శివసేన 56. ఎన్ సీ పీ 54 గెలుచుకోగాహస్తం పార్టీ అవమానకరరీతిలో 44 సీట్లతో సరిపెట్టుకుంది.ఈ నేపథ్యంలో విదర్భ ప్రాంతానికి చెందిన నానా పటోలే కు పార్టీ బాధ్యతలు అప్పగించింది. ముంబయికి దూరంగా విసిరేసినట్లు విదర్భ ప్రాంతం దూరం గా ఉంటుంది.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 12, మార్చి 2021

# కరోనా సమరంలో జయ భారతం

గతఏడాది సరిగ్గా ఇదే రోజుల్లో కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా భయానక విషమ ప్రభావాన్ని చూపించింది. కొవిడ్%--%19 మరింత విస్తృతం కావడం, భారతదేశ ప్రజల ఆరోగ్య నిర్వహణా సామర్థ్యానికి పరీక్షగా నిలిచింది. అత్యధిక జనాభా గల భారత్ లాంటి దేశాల్లో కొవిడ్ మహమ్మారితో పోరాటం చేయడం సాధ్యమయ్యే పనేనా అంటూ నిపుణులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో భారతదేశం కరోనా మహమ్మారిని సమర్థంగా ఎదుర్కొని, ఆ విషక్రిమిపై పోరాటాన్ని సాగించడమే గాక, ఇతర ప్రపంచ దేశాలకు సైతం ఆదర్శంగా నిలిచింది. కరోనా మీద పోరుబాటలో నడుస్తున్న అనేక దేశాలకు చేయూతనిచ్చింది. మహమ్మారి వ్యాప్తి మీద దృష్టి పెట్టి, నివారణ చర్యలు చేపట్టడమే గాక, ఈ ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని వర్గాల సహకారంతో సంఘటిత వ్యూహాన్ని రూపొందించగలిగింది. 2020 మార్చి 11న ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్%--%19ను ఒక విశ్వమారిగా ప్రకటించింది. అనంతరం రెండు వారాల తర్వాత భారత ప్రభుత్వం, దేశ వ్యాప్తంగా లాక్‌డౌన్ విధించాలని నిర్ణయం తీసుకుంది. భారత ప్రభుత్వం ముందు చూపుతో తీసుకున్న ఈ ముందస్తు చర్య, దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రాణాలను రక్షించింది. కొవిడ్ మహమ్మారి గొలుసు వ్యాప్తిని అడ్డుకోగలిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ప్రతికూల అంచనాలు ఎదురవుతున్నా, అలాంటి అంచనాలన్నింటినీ తుత్తునియలు చేస్తూ, అన్ని రాష్ట్రాల్లో ముందు వరుస పోరాట యోధులు కరోనా మహమ్మారిని అడ్డుకునేందుకు స్ఫూర్తిదాయక పోరాటాన్ని సాగించారు. గతంలో ఎన్నడూ ఎరుగని మహమ్మారికి వ్యతిరేకంగా సాగిన యుద్ధంలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, ఆరోగ్య, పారిశుద్ధ్య కార్యకర్తలతో పాటు ఉక్కు సంకల్పంతో పని చేసిన పోలీసు సిబ్బంది, గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, టీకా తయారీ దారులు... ఇలా ప్రతి ఒక్కరూ అవిశ్రాంత కృషి సాగించారు. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడేందుకు కాలంతో పోటీ పడి పరుగెత్తారు. కరోనా మహమ్మారికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో మన ముందు వరుస యోధులందరి నిరంతర కృషి అభినందనీయం. యావత్ దేశం వారి కృషికి ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఎంతో మంది ప్రాణాలను బలిగొన్న ఈ తీవ్రమైన మహమ్మారికి వ్యతిరేకంగా వ్యాక్సిన్లను అభివృద్ధి చేసిన భారతీయ శాస్త్రవేత్తలు, టీకా తయారీ దారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. దేశ ప్రజలందరి తరపున వారి స్ఫూర్తికి ప్రణామాలు అర్పిస్తున్నాను. ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని గంటల వ్యవధిలోనే వైరస్‌లు దేశాల సరిహద్దులు దాటి ప్రయాణం చేస్తాయి. ప్రతిచోట దేశాల సంసిద్ధతను పరీక్షిస్తాయి. ఈ మహమ్మారి అనేక ఖండాలు దాటి వ్యాపించడమే గాక, అనేక మంది మరణాలకు, మరెంతో మంది అనారోగ్యాలకు కారణమైంది. అభివృద్ధి చెందిన దేశాలుగా చెప్పుకునే అనేక అగ్ర దేశాలను సైతం ఉక్కిరిబిక్కిరి చేసింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని బలి తీసుకున్న ఈ మహమ్మారి సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజుల్లో భారత ఉప ఖండంలోకి ప్రవేశించి, తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపించింది. కరోనా వైరస్ ముప్పును ఎదుర్కొనేందుకు భారతదేశం బృందస్ఫూర్తితో పని చేయాలని నిశ్చయించుకుంది. వ్యక్తిగత, వ్యవస్థాగత అంశాలకు అతీతంగా ఇదే స్ఫూర్తితో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు కరోనా వ్యతిరేక పోరాటంలో భాగస్వామ్యం వహించాయి. ఎంతో మంది ప్రజా నాయకులు రాజకీయాలకు అతీతంగా, ఈ ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొని ప్రజలకు సేవ చేసే సంకల్పం తీసుకున్నారు. శానిటైజర్లు, ఫేస్ మాస్కులు, పిపిఈ కిట్లు, చేతి గ్లౌజులు మొదలుకుని వెంటిలేటర్లు, వ్యాక్సిన్ల వరకు ప్రజల ప్రాణాలను కాపాడే ఎన్నో ఆరోగ్య అత్యవసర వస్తువుల ఉత్పత్తిలో తయారీదారులు యుద్ధ ప్రాతిపదికన పని చేశారు. జాతి మొత్తం సంఘటితమై చేసిన ఈ అపూర్వ ప్రయత్నం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తికి సమాంతరంగా సాగింది. ఇది ఒక సమైక్య, స్వావలంబన ప్రయత్నానికి సమున్నతమైన ఉదాహరణ.కరోనా వైరస్ గురించి పూర్తి అవగాహన కల్పించడంలో, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడంలో మీడియా సైతం స్ఫూర్తిదాయక పాత్రను పోషించింది. అంతేగాక మహమ్మారి తీవ్రత బాగా పెరిగిన తరుణంలోనూ ప్రచార-ప్రసార మాధ్యమ సభ్యులు ధైర్యంగా ముందు వరుసలో నిలబడి పోరాటం సాగించారు. కొవిడ్%--%19 సంక్షోభం కారణంగా దేశంలో ఏర్పడుతున్న పరిణామాలపై దేశ ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు రాత్రింబవళ్లు, విశ్రామమెరుగక శ్రమించారు. కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రాణాలను బలికొనడమే గాక, ప్రపంచంలోని ధనిక దేశాల ఆర్థిక వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ఈ మహమ్మారి నీలినీడలు భారతదేశ ఆర్థిక వ్యవస్థ మీద కూడా కమ్ముకున్నాయి. కొవిడ్%--%19 వ్యాప్తిని నివారించాలనే ఉద్దేశంతో తీసుకున్న లాక్‌డౌన్ నిర్ణయం కారణంగా అనేక రంగాలు దెబ్బ తిన్నాయి. అయినప్పటికీ భారతదేశ రైతులు మాత్రం దేశానికి అండగా నిలబడ్డారు. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలోనూ వ్యవసాయ రంగం తన స్వతస్సిద్ధ శక్తిసామర్థ్యాలను మరోసారి నిరూపించి చూపించింది. భారతదేశ వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు 2020%--%21 మధ్యకాలంలో 3.4 శాతం వృద్ధిని ప్రతిబింబించాయి. 2019%--%20 ఏడాదికి 296.65 మిలియన్ టన్నుల రికార్డు ఉత్పత్తి జరిగింది. ఇది అంతకు ముందు ఏడాది సాధించిన 285.21 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో పోలిస్తే 11.44 మిలియన్ టన్నులు ఎక్కువ. ప్రస్తుతం తీవ్ర ప్రతికూలతలు ఉన్నట్లు కనిపిస్తున్నా, త్వరలోనే మన ఆర్థిక వ్యవస్థ తిరిగి ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్న నిపుణుల, విశ్లేషకుల అభిప్రాయాలను మన అన్నదాతల కార్యదక్షత ధ్రువీకరిస్తోంది. భారతదేశం సనాతన కాలం నుంచి కట్టుబడి ఉన్న 'వసుధైవ కుటుంబక' స్ఫూర్తిని ఈ కరోనా మహమ్మారి మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. భారతదేశం ఇతర దేశాలకు సాయం అందించే విషయంలో ఇదే స్ఫూర్తిని కనబరచడమే గాక, ఇదే సమయంలో అనేక దేశాలతో కలసి పని చేసింది. పారదర్శక మార్గంలో ప్రపంచమంతా ముక్తకంఠంతో స్వాగతించిన భారతదేశ సహకార స్ఫూర్తి, కృషి ప్రపంచ వ్యాప్తంగా అతితక్కువ మరణాల రేటును సాధించగలిగింది. అందరూ కలిసి పని చేసి, భాగస్వామ్య వనరులను సముపార్జించుకోవడం ద్వారా ప్రపంచ స్థాయిలో వైరస్ వ్యాప్తి విషయంలో బహుముఖ, దీర్ఘకాలిక వ్యూహాన్ని రచించి, ఈ మహమ్మారిని సమర్థంగా కట్టడి చేయడం సాధ్యమౌతుం ది. కరోనా వైరస్ మహమ్మారి నిర్వహణలో ఎదురవుతున్న అనేక సవాళ్ళు మనకు భవిష్యత్తు దిశగా ఎన్నో విలువైన పాఠాలు నేర్పుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని మన దరికి రానీకుండా చేసుకునేందుకు మనం శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చైతన్య రహిత జీవనశైలికి అలవాటు పడిన వారు క్రమమైన శారీరక వ్యాయామం కోసం సమయాన్ని వెచ్చించాలి. అధిక ఒత్తిడి నుంచి బయట పడేందుకు యోగ, ధ్యానం లాంటి వాటి మీద దృష్టి కేంద్రీకరించాలి. మన రోగనిరోధక శక్తిని పెంచే సమతుల పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతే గాక, గాలి వెలుతురు బాగా ప్రసరించే వాతావరణంలో ఉండాలని తెలియజేస్తున్నారు. ప్రపంచంలో అతిపెద్ద టీకా డ్రైవ్ ప్రస్తుతం భారతదేశంలో కొనసాగుతున్నప్పటికీ, ఒక దేశంగా మనం ఇంకా కరోనా పట్ల అప్రమత్తంగానే ముందుకు సాగాల్సిన అవసరం ఉందనే విషయాన్ని గుర్తించాలి. వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, సరైన సమయంలో సరైన చర్యల దిశగా ముందుకు సాగాలి. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రపరచుకోవడం, సురక్షిత దూరాన్ని పాటించడం, ఫేస్ మాస్కులు ధరించడం, జనసమూహాల్లో తిరగకపోవడం, అత్యవసరమైతే తప్ప సమావేశాల్లో పాల్గొనే ప్రయత్నాలు చేయకపోవడం లాంటి ముఖ్యమైన పద్ధతులకు మనం కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరు వైద్యుల సలహాలను సూచనలను పాటించడమే గాక, ఎలాంటి సంకోచం లేకుండా టీకాలు వేయించుకోవాలి. అవగాహన, అప్రమత్తత మరియు సత్వర చర్యల ద్వారా మాత్రమే కొవిడ్ అనంతర ప్రపంచంలో ఎదురు కాబోయే సవాళ్ళను అధిగమించడం సాధ్యమౌతుంది. ఈ వైరస్ వల్ల కలిగే ముప్పును తగ్గించడానికి, అనేక మంది ప్రాణాలను కాపాడడానికి ప్రజలంతా తీసుకునే ఇలాంటి జాగ్రత్తలు సహాయపడతాయి. ధైర్యంగా, జాగరూకత వహిద్దాం - కరోనా మహమ్మారిని జయిద్దాం.




## ధరాఘాతం

ఏం కొనేటట్లు లేదు
ఏం తినేటట్లు లేదు
ధరల మీద ధరలు పెరగబట్టే
బతుకులు అగాధంల కూరబట్టే
డీజిల్, పెట్రోలు ధర పెట్రేగిపోబట్టే
వంట గ్యాస్ రేట్లు మంటరేపబట్టే
ఇంటి సరుకులు సర్రున కాలబట్టే
చదువు పీజులు నడ్డి విరగ్గొట్టబట్టే
జీఎస్టీ కాట్లు, అధిక ధరల పోట్లతో
సామాన్య జనాలు పడరాని పాట్లు
ఉపాధి అందని ద్రాక్షల తీరులు
ఉద్యోగాలు బహు దూర తీరాలు
సేద్యానికి మద్దతు ధర కరువులు
ఒకవైపు ఆకలి కేకలు వినిపిస్తుంటే ..
మేక్ ఇన్ ఇండియా నినాదహోరులు
కటిక దారిద్ర్యం చుట్టబెడుతుంటే...
మందిర ప్రతిష్టాపనలకు శ్రీకారాలు
దేశ సంస్థల పరాయీకరణ కుట్రలు
జాతి సంపద ఇష్టారీతిగా కాజేసి
కార్పొరేట్లకు కట్టబెట్టు కుయుక్తులు
ప్రశ్నిస్తే అణిచివేతలు, చీకటి చెరలు
ధిక్కరిస్తే కేసులు దేశద్రోహ ముద్రలు
ఇదే కదా ! పాలక నిరంకుశ చేష్టలు
ఇంకా అలసత్వం నెత్తికెత్తుకుంటే
అస్తిత్వం ప్రశ్నార్థకం, భవిత శూన్యం
సత్వర సంఘటితం కావాల్సిందే
ధిక్కారాస్త్రాలు సంధించాల్సిందే
ఢిల్లీ పీఠాలు బద్దలుగొట్టాల్సిందే
నియంతల తరిమికొట్టాల్సిందే
శ్రామిక రాజ్యం స్థాపించాల్సిందే

...అ

# ఉద్యమాలే ఆయన ఊపిరి

ఆరుదశాబ్దాల ఉద్యమ చైతన్యం డా.కొల్లూరి చిరంజీవి. తెలుగు నేల మీద పురుడు పోసుకున్న మూడు మహా ఉద్యమాలకు వ్యవస్థాపక నాయకుడు ఆయన. ఆఖరి శ్వాస దాకా అన్యాయాలు, ఆకలి దప్పుల నుంచి పేదల విముక్తే ధ్యేయంగా బ్రతికిన ప్రజానాయకుడు డా.కొల్లూరి. ఏ నాయకుడికైనా ఒకటో రెండో ఉద్యమాలతో అనుబంధం ఉంటుంది. కొల్లూరికి మాత్రం అనేక ఉద్యమాలు, పోరాటాలతో విడదీయరాని అనుబంధం ఉంది. తొలితరం అనే మాటకు నిలువెత్తు రూపంగా జీవించిన మరపురాని వ్యక్తి. తరమెల్లిపోతున్నదని ఈ తరం తలచుకునే వ్యక్తుల్లో డా.కొల్లూరి ముఖ్యుడు. ఆయన ప్రస్థానాన్ని, అలుపెరుగని కార్యాచరణను తలుచుకుంటే ఎవ్వరికైనా ఆశ్చర్యం కలుగుతుంది. ఆయన నిబద్ధతకు చేతులెత్తి జేజేలు చెప్పాలనిపిస్తది. అట్లా ప్రజల కోసం పరితపించిన నిస్వార్థ, నిష్కల్మష హృదయుడు , మనస్వి డా.కొల్లూరి.సాంస్కృతికంగా, రాజకీయంగా సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉద్యమాల గడ్డ వరంగలే కొల్లూరిని కన్నది. తల్లిదండ్రులు ఇద్దరూ ఏ ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించిన అరుదైన దళితదంపతులు. తల్లిదండ్రుల నుండి చిన్ననాడే సేవా దృక్పథాన్ని అలవర్చుకున్నాడు కొల్లూరి. తల్లి క్రైస్తవ కథలు చెప్పినా, తాను మాత్రం ఆధ్యాత్మిక చింతనకు కాకుండా సామాజిక చింతనకు చేరువయ్యాడు. విద్యార్థి దశలోనే ఉద్యమాల బాట పట్టాడు. తెలంగాణ తొలిదశ ఉద్యమకాలమైన 1969లోనే కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల ముఖ్యనేతగా పని చేశాడు. ఎమర్జెన్సీ కాలంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాడు. ఎంబీబీయస్ పూర్తి చేసి వైద్య వృత్తిలోకి అడుగుపెట్టినా ఎక్కువకాలం అందులో ఉండలేకపోయాడు. తన చుట్టూ ఉన్న సమాజంలో అసమానతలు, అవమానాలు తనను కుదురుగా ఉండనివ్వలేకపోయాయి. అందుకే సామాజిక న్యాయం జరిగినపుడే తన జీవితానికి సార్థకత అని భావించి వైద్య వృత్తిని వదిలేశాడు.ఆ కాలంలోనే కులాంతర వివాహం చేసుకొని అనేకమందికి ఆదర్శనాయకునిగా నిలిచారు. సరిగ్గా అదే సమయంలో తనలోని సంఘర్షణకు విప్లవమార్గమే సరైనదని నమ్మారు. అలా పీపుల్స్‌వార్ పార్టీ తొలితరం నాయకుల్లో ఒకరిగా విప్లవోద్యమానికి పునాదులు వేశారు. ఆ ప్రయాణంలో కొండపల్లి సీతారామయ్య, శివసాగర్ వంటి ఎందరో అగ్రనేతలతో కలిసి పని చేశారు. డా.కొల్లూరి మొదటి నుండి బహుముఖ మార్గాల్లో కృషి చేశారు. క్యాడర్‌ను తయారు చేసుకోవాలంటే ముందు నాయకులు కావాలన్నాడు. నాయకత్వానికి శిక్షణా కార్యక్రమాలు పెడితే తాను ప్రపంచ విప్లవోద్యమాల అనుభవాలను ఒక క్లాసుగా బోధించేవాడు. ఆయన పాఠాలు విని కేంద్రకమిటీ స్థాయికి ఎదిగిన నాయకులు ఎందరో ఉన్నారు. అది డా.కొల్లూరి మేధోకృషికి మాత్రమే సాధ్యపడిన విషయం. దళితుడైన డా.కొల్లూరి విప్లవోద్యమంలో ఎక్కువకాలం కొనసాగలేకపోవడం చాలా సహజమైన విషయం. 1977లో విప్లవోద్యమం నుండి ఆయన బయటికి వచ్చాడు. అయినా తన సామాజిక బాధ్యతను మాత్రం విస్మరించలేదు.ఈ దేశంలో విప్లవం ఏ సమూహాలకు అవసరమో కనుగొన్నాడు. నూటికి ఎనభై శాతంగా ఉన్నా బహుజనుల కష్టాలకు మూలాలను అన్వేషించాడు. కులాన్ని మరిచి నిర్మించే వర్గపోరాటాల వల్ల ఫలితం లేదనుకున్నాడు. అదే సమయంలో ఉత్తరప్రదేశ్ కేంద్రంగా ఉప్పెనలా వచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణ పని పద్ధతులు కొల్లూరిని ఆకర్షించాయి. ముఖ్యంగా మాన్యులు కాన్షీరాం ఆలోచనాధోరణి, కార్యదక్షతలు ఆయనకు బాగా నచ్చాయి. అంబేద్కరిజమే ఈ దేశాన్ని విముక్తం చేస్తుందనే అవగాహనకు ఆ రోజుల్లోనే అంచనాకు వచ్చాడు. బహుజనులను కూడగట్టి తెలుగునాట బహుజన సమాజ్ పార్టీ అడుగుపెట్టడంలో కీలకభూమికను పోషించాడు. కాన్షీరాం ఎప్పుడు హైదరాబాద్‌కు వచ్చినా డా.కొల్లూరితోనే ముఖ్యమైన నిర్ణయాలు చర్చించేవాడు. బీఎస్పీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగిన అనేక కార్యక్రమాలకు డా.కొల్లూరి బహుజనుల జాతీయ నాయకునిగా పని చేశాడు. 'బహుజన' పత్రికకు ఎడిటర్‌గా పని చేశాడు. ఇలా రెండు ప్రధాన భావజాలాలకు సంబంధించిన సంఘ నిర్మాణాలలో కొల్లూరి ప్రత్యక్షంగా పాలుపంచుకోవడం ఒక చరిత్ర.తెలంగాణ రాష్ట్ర సాధనలో డా.కొల్లూరి పోషించిన పాత్ర అద్వితీయమైంది. తొలిదశలో అరవై తొమ్మిది ఉద్యమకారుల జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ప్రొ.జయశంకర్ కంటే ముందే తెలంగాణ రాష్ట్ర విముక్తి కావాలని గళమెత్తిన నాయకుడు కొల్లూరి. తెలంగాణ ప్రజలకు స్వతంత్ర అస్తిత్వముండాలని, నీళు,, నిధులు, ఉద్యోగాల్లో జరిగిన అన్యాయం దారుణమైందని వందలాది వేదికల మీద ఉపన్యసించాడు. ఈ ఆర్తి, ఆవేదన మలిదశలోను చల్లారింది లేదు. కొల్లూరి ఒక హైదరాబాదీగా ఇక్కడి చరిత్ర సంస్కృతి పట్ల ఎప్పుడు నిబద్ధతతో వ్యవహరించాడు. వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు కెప్టెన్ పాండురంగారెడ్డి వంటి నాయకులతో నిత్యం అనేక ఆలోచనలు పంచుకున్నాడు. ముఖ్యంగా హైదరాబాద్ ముస్లిం సమాజంతో, విద్యావంతులతో కలిసి పని చేశాడు. హైదరాబాద్ అస్తిత్వం ప్రమాదంలో పడే ప్రతీసారీ 'సేవ్ హైదరాబాద్' అంటూ గర్జించాడు కొల్లూరి.ఇక సామాజిక ఉద్యమాల్లో సైతం కొల్లూరి పోషించిన పాత్ర విస్మరించలేనిది. దళితుల్లో దగాపడిన సమూహాల కోసం కూడా బరిగీసి నిలబడిన సాహసం ఆయనది. ఎమ్మార్పీఎస్ ఏర్పాటుకు ముందు జరిగిన అనేక చర్చల్లో స్వయంగా పాల్గొని దిశానిర్దేశం చేసిన పెద్దదిక్కు డా.కొల్లూరి. ఒక్క ఎమ్మార్పీఎస్‌తోనే కాదు సామాజిక న్యాయమే లక్ష్యంగా ముందుకు వచ్చిన అనేక సంఘాలకు, వేదికలకు వెన్నుదన్నుగా నిలిచాడు. తన వంతు పాత్రను బాధ్యతతో పోషించాడు.



సాహిత్యంలో దండోరా గొంతుకను బలంగా వినిపించిన నాగప్పగారి సుందర్రాజు వంటి కవులు, రచయితలకు కొల్లూరి ఒక పథనిర్దేశకుడిగా నిలబడ్డారు. అక్షరాల విలువ తెలిసిన ఆలోచనాపరునిగా పదునైన సాహిత్యసృజనకు మార్గనిర్దేశనం చేశారు. తెలంగాణ సాధనలో సాహిత్య సాంస్కృతిక రంగాల పాత్ర కీలకమని గుర్తించాడు.డా.కొల్లూరి చనిపోయే సమయానికి కనీసం సొంత ఇల్లు కూడా లేదు. అనారోగ్యానికి వైద్యం కూడా చేయించుకోలేని పరిస్థితి. ఇవాళ ఉద్యమాలను, పార్టీలను ఆధారంగా చేసుకొని కోట్లు కూడబెట్టుకునే స్వార్థపూరిత జమానా నడుస్తున్నది. ఇలాంటి కాలంలో విలువలతో కడదాక ప్రజల కోసమే జీవించిన సిసలైన ప్రజానేత డా.కొల్లూరి. ఈ దేశంలో నిరుపేదలైన బహుజనుల విముక్తి కోసం తన ఏడుదశాబ్దాల జీవితాన్ని తృణప్రాయంగా ధారపోసిన మహా మనిషి కొల్లూరి. బహుజన రాజ్యాధికార సాధనే కాదు, అంతకంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో బహుజనుల వాటా బహుజనులకు దక్కాలన్న ఆయన ఆశయాన్ని సాధించాలి. అదే డా.కొల్లూరికి నిజమైన నివాళి.

# శివనామ స్మరణ తో మారుమ్రోగినా ఆలయాలు



గొల్లపల్లి, మార్చి11 (ప్రజాపాలన ప్రతినిధి): గొల్లపల్లి మండలంలోని చిల్వకోడూర్ రాపల్లి గొల్లపల్లి లక్ష్మీపురం గ్రామాల్లోని ఆలయాల్లో, ప్రతి ఇంట్లోభక్తీ శ్రద్ధలతో శినామస్మరణ ఉపవాస దీక్షలు ఆకాశదీపాలు కొటొక్కమొక్కులు కై పత్రం పుష్పం ఫలం తోయలతో ఆలయా దర్శనాలు.?ఆలయాల్లో శోభాయమానంగా షామియానాలు చలువ పంద్ధిర్లు రంగు రంగుల విద్యుత్ కాంతులతో సుందరంగా అలంకరించనున్న ఆలయాల్లో గురువారం తెల్లవారు జామునుంచి వేదపండితులు వేదఘోష చేస్తుంటే ఆలయా అర్చకులతో మహా శివారాత్రి ప్రత్యేక విశేష పూజలు అభిషేకాలు అర్చనలతో శివనామ స్మరణ చేస్తూ మారూమ్రోగాయి వేలాదిమంది భక్తులు పిల్ల పాపలతో దర్శనంచేసుకొని కోరినకోర్కెలుతీర్చే మహాశివుని సేవలోసర్పంచ్ నల్ల శ్యాం ఎంపీపీ నక్కశంకర్ ప్యాక్స్ చేర్మెన్ రాజ సుమన్ రావు ఎంపిటీసీ మంజుల రవీందర్ అలయకమిటి చైర్మన్ రామారావు ఉపసర్పంచ్ సత్యం రావులు దర్శించుకున్నారు .లింగోద్భవా కాలంలో విశిష్ట పూజ శివపార్వతుల కళ్యాణం, సాంస్కృతికకార్యక్రమాల ఏర్పాట్లుచేశారు. దాతల సహాయంతోఎడ్లబండ్ల పోటీలునిర్వహించి బహుమతులు అందచేశారు శేకు భాషా తిరుమల పురం(పీడీ) ప్రథమ బహు మతి పావుతులం బంగారం, పత్తిపాక వినయ్ కుమారు ద్వితీయా బహుమతి 10 తులాల వెండి, మాదాసు వెంకటేశ్ తృతీయ బహుమతి 05 తులాల వెండి, భక్తులకు అనదానము ప్రసాదాల వితరణ చల్లని శుద్ధజలం సౌకర్యాలు తగు జాగ్రత్తలు ఏర్పాట్లు చేశారు.

## మగువలే మహా రాణులు పురస్కారం



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతినిధి :అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు అశ్వారావుపేట కు చెందిన శ్రీమతి ఉషా దేవి కి అరుదైన పురస్కారంలిలభించింది. నిర్మల మహిళ వరవతి సంఘం అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో ప్రముఖ మహిళ మణులని మగువలె మహార ణులు కేప్షన్ కింద సన్మానించారు. ఈ సన్మానము హైదరాబాద్ లోని తెలంగాణా సరసాత్విక పరిషత్ హాల్ లో, వివిధ కళారూపాలతో ప్రాంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ నుంచి శ్రీమతి ,ఉషాదేవి (అంగన్వాడీ టీచర్) కవయిత్రి,మహిళలు ఎదుర్కొంటున్న సమస్య లపై,వాటిపై కవితలు వ్రాసారు ,అతితక్కువ జీతంతో ఉషారాణి 2020 సంవత్సరం లో గ్రామసేవకులకు, పేద వృద్ధులకు వస్త్రాలు, మహిళలకు చీరలు పంపిణీ చేసినారు,,2021 న మహిళ దినోత్సవం సందర్భంగా గ్రామసేవకులకు పదపూజా చేసినారు,ఈ సంవత్సరం మరింత మందికి చీరలు ,మరియు సన్మానం చేసినారు,కొంతమంది అంగన్వాడీ టీచర్స్ కి హెల్పేర్ లను,సత్కరించటం జరిగింది,కవి,విశ్లేషకులు లెండర్ రేడియో ప్రతినిధిలు, పి ఎన్ మూర్తి గారు ఉషాదేవి చేసిన సేవలకు,గుర్తించి సన్మానించడం జరిగింది.

## హుస్సేన్ అన్యాయం మాటలు ఆపలేదు



మహబూబాబాద్ జిల్లా,మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి: నెల్లికుదురు మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ చేసే అటువంటి అనుచిత వ్యాఖ్యలపై నెల్లికుదురు టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించారు, పార్టీ ప్రెసిడెంట్,జడ్పిటిసి,ఎంపీపీ వైస్ ఎంపీపీ,మాట్లాడుతూ మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పై మాట్లాడే మాటలు హుస్సేన్ నాయక్ ఇకనైనా ఆపాలని జూట మాటలు ఎమ్మెల్యేపై వేయొద్దని,కోరారుటిఆర్ఎస్ పార్టీలో ఎవరు తప్పు చేసినా సహించని ఎమ్మెల్యేపై అన్యాయమైన మాటలు వద్దంటూ చర్చకు నెల్లికుదురు టిఆర్ఎస్ పార్టీ సిద్ధమంటూ నీ ఆగడాలు ఆపుకుంటే మంచిదని కోరారు ఈ సమావేశంలో పార్టీ ప్రెసిడెంట్ పరపాటి వెంకట్ రెడ్డి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు బాలాజీ నాయక్,ఆర్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, బిక్కు నాయక్, భీముడు,బంగాళ ఈశ్వర్ సర్పంచులు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు

## దంతాలపల్లి మరియు బీరిశెట్టిగూడెం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల వెరిఫికేషన్



మహబూబాబాద్ జిల్లామార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి:అబిద్ మహమ్మద్ అలీ మరియు సిబ్బంది %మీాజ% ఎన్నికలకు సంబంధించి %మీాజ% ఓటు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి పోలింగ్ చిట్టీలను డోర్ టూ డోర్ తిరిగి వెరిఫికేషన్ చెస్తున్నారు.ఓటర్లకు ఓటు వేసే విదానం, మరియు పోలింగ్ బూథ్ కు ఏమి తీసుకుని వెళ్లాలని అవగాహన కల్పిస్తూ డోర్ టూ డోర్ తిరగడం జరిగింది.ఈ కార్యక్రమంలో %=×% బాబు,సీనియర్ అసిస్టెంట్ రాజేందర్,%ఎ=ా% లు పాషా,బాలాజీ,%ఎ=ూ% లు లావణ్య,రేణుక,ప్రసన్న తదితరులు ఉన్నారు.

## బంగారు తెలంగాణ సాధనే లక్ష్యం

**వికారాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ పాష**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11( ప్రజాపాలన ) : తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలంటే సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని వికారాబాద్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ పాషా అన్నారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ మంజుల ముత్యంరెడ్డి, పదిహేనవ వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంత రెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార పర్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉన్నత విద్యావంతురాలు రాజకీయ మచ్చ లేనటువంటి నాయకురాలు సురభి వాణి దేవికి, అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నేపల్లి షఫీ ఫయాజ్ ఖాన్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ గౌస్, మహమ్మద్ రుక్మొద్దిన్, వి. క్రిష్ణలు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఓం శివోమ్ తో మార్మోగిన శివాలయాలు

**ఓం నమో శివాయ నామస్మరణతో మహాశివరాత్రి రోజున భక్తుల మొక్కలు**



బీరుపూర్/సారంగాపూర్, మర్చి 11 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలం పెంబట్ల కోనపూర్ శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు జాగరణతో మొక్కలు తీర్చుకున్నారు. బీరుపూర్ శివాలయంలో తుంగూర్ గుట్ట రాజేశ్వరస్వామి ఆలయంలో శివ భక్తులు అధిక సంఖ్యలో మొక్కలు చెల్లించుకున్నారు. దుబ్బరాజేశ్వరస్వామీ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. జగిత్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాజేశం దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోల జమునశ్రీనివాస్ జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి ఆలయ ట్రస్టు చైర్మన్ పోరండ్ల శంకరయ్య ఈవో కాంతారెడ్డి సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న ఆకుల జమున పల్లికొండ రమేష్ ధర్మకర్తలు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్ట బద్రులారా కొదండరామ్ సార్ ను గెలిపించండి:న్యూడెమెక్రసీ నెత పి.సతీష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి:ఈ నెల 14న జరిగె పట్టబద్రుల ఏలక్షన్ లో ప్రొ!!కొదండరామ్ సార్ గెలుపు కొరుతు ఈ రొజు న్యూడెమ్కెక్రసీ అద్వర్యం లొపట్టబద్రులను కలిసి ప్రచారం నిర్వహించటం జరిగింది. ఈ సందర్బంగా పార్టి పట్టణ కార్యదర్శి పెద్దబోయిన సతీష్ మాట్లాడుతు తెలంగాణ ఉద్యమం లో ఉద్యమ నాయకుడిగా సఖల జనులను ఏఖం చెసిన ఉద్యమ నెత ప్రో!!కొదండరావ్ సార్ ను గెలుపించుకొవాలని పట్టబద్రులకు పిలుపునిచ్చారు. కొదండరావ్ గెలుపు %ఖజ=% కు కనువింపు కలగాలని. దొరల గడ్డిల పాలనకు వ్యతిరేఖంగా ఉద్యమిస్తారు అని అనారు. నిరుద్యొగ సమస్యల పై చట్టసభల్లొ మాట్లాడె సత్త ఉన్న వ్యక్తి అని అనారు. కావున 14 న జరిగె ఏన్నికల్లొ కొదండరామ్ సార్ ని మొదటి ప్రదాన్యత ఓటు వెసి అత్యదిక మేజార్జిటి తొ గెలిపించాలని పట్టబద్రులను కొరారు. ఈ ప్రచారంలో పార్టి. ఇష్టూ నాయకులు యం. చంద్రశేఖర్ .%ం%. సాయికుమా. వినొద్ .నాగరాజు. శివ. ప్రవిన్ తదితరులు పాల్గొనారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి, తనయుడు కౌశిక్ రెడ్డి





బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : మహా శివరాత్రి పర్వ దినం సందర్భంగా శ్రీ శివగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు. మహేశ్వరం నియోజకవర్గం లోనీ మహేశ్వర గ్రామంలో శ్రీ శివగంగా ఆలయంలో గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తనయుడు కౌశిక్ రెడ్డి శ్రీ శివ గంగా శివలింగ విగ్రహానికి అభిషేకం చేసి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ తో పాటు అభిషేకం చేశారు. అదేవిధంగా తుక్కుగూడ లో గట్టుపల్లి వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి, రావిరాల గ్రామంలో ఓంకారేశ్వర ఆలయంలో పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... యావత్ తెలంగాణ ప్రజలందరూ గత సంవత్సరం అనేక ఇబ్బందులకు గురయ్యారు, ఈ నాటి నుంచి యావత్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుని సన్నిధిలో కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, సభ్యులు, చంద్రయ్య, దీప్ లాల్ చౌహాన్, తదితరులు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని సంగెం గ్రామంలో గల శివాలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోగల శ్రీ మత్స్యగిరి ఆలయ ప్రాంగణంలో గల పంచముఖ రామలింగేశ్వర ఆలయంలో,అరూర్ స్టేజి వద్ద,రెడ్లరేపాకలో,సుంకిషాలలో, స్థానిక శివాలయంలో,శ్రీ త్రిశక్తి ఆలయంలో మహాశివరాత్రి సందర్భముగా శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,సర్పంచ్ కీసర రాంరెడ్డి,మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ,మత్స్యగిరి ఆలయ కార్యనిర్వహణాధికారి రవి కుమార్,ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి,ధర్మకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం లో భట్టి ప్రత్యేక పూజలు



మధిర మార్చి 11 ప్రజా పాలన ప్రతినిధి :మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మధిర శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్. మరియు మధిర శాసనసభ్యులు. శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క గారు ఈ కార్యక్రమంలో. మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు. మధిర మండల ఎస్సి సెల్ అధ్యక్షులు దా రా బాలరాజు, మధిర మున్సిపల్ కౌన్సిలర్ కోనా దనికుమార్ మునుగోటి .వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తూమాటి నవీన్ రెడ్డి . పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జాంగిర్. కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్ సైదేల్లిపురం సర్పంచ్. పులి బండ్ల చిట్టి బాబు మధిర మాజీ కౌన్సిలర్ కోన సుచరిత , మైలవరపు చక్రి, .కర్నాటి అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11 ( ప్రజాపాలన ) :ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపారని టిఆర్ఎస్ యువజన ఉపాధ్యక్షుడు కడియాల వేణుగోపాల్ ముదిరాజ్, 22వ వార్డు కౌన్సిలర్ సుధాంష్ కిరణ్ పటేల్ లు తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు, 22వ వార్డులలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార పర్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో లక్షల సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించామని వివరించారు. హైదరాబాద్ - రంగారెడ్డి - మహబూబ్ నగర్ పట్టభద్రుల నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి ఎస్. వాణీదేవి మన దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు, తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె అని గుర్తు చేశారు. 35 ఏండ్లుగా విద్యారంగంలో, సామాజిక రంగంలో అనేక సేవలు అందిస్తూ, పట్టభద్రులు, నిరుద్యోగులు, టీచర్లు, మహిళల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న వాణి దేవి (క్రమ సంఖ్య -4) కి మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దత్తు, షరీఫ్, కేదార్ నాథ్, సిద్దిక్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాంని గెలిపించాలి

మహబూబాబాద్ జిల్లా, మార్చి 11, ప్రజాపాలన ప్రతినిధి: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ విద్యార్థి యువజన, మహిళా కార్మిక ప్రజాసంఘాలు ,నిరుద్యోగ ,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్లు సామాజిక ఉద్యమ సంఘాలు ఆదివాసీ గిరిజన సంఘాలు ,సింగరేణి కార్మిక ఉద్యోగ సంఘాలు బలపరిచిన వరంగల్ నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్న ప్రొఫెసర్ కోదండరాం గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని దంతాలపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండల వెంకన్న పార్టీ జిల్లా నాయకులు కే సాయిలు హెచ్ లింగయ్య మండల నాయకులు వర్రే వెంకన్న, బిక్షపతి, ఉప్పలయ్య యాకూబ్ ,అశోక్, జగదీష్ తదితరులు ప్రచారం నిర్వహించడం జరిగింది




# గంట వాయిస్ పెరుగుతోందే



**విశాఖపట్టణం, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ఏంటో తెలియదు కానీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు దూకుడుతో మాత్రం ప్రధాన పక్షాలకు చమటలు పడుతున్నాయి. ఉక్కు ప్రైవేట్ పరం అన్న వార్త ఇలా రాగానే అలా గంటా శ్రీనివాసరావు రాజీనామా చేసేసి కూర్చున్నారు. ఆయన తన రాజీనామా కాగితాన్ని జేబుల్లో ఎప్పటి నుంచో ఉంచుకున్నారని, ఇపుడు ఇలా సరైన అవకాశం దొరికింది కాబట్టి చేశారు అని ప్రత్యర్ధులు అంటున్నారు. పోనీ ఆయన వరకూ సరే కానీ ఇపుడు అందరినీ పనిగట్టుకుని రాజీనామా చేయమని మాజీ మంత్రి అల్టిమేటం జారీ చేయడమే అసలు ఏం బాగులేదని అంటున్నారు.ఓ వైపు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ బాటలోకి వెళ్ళే సూచనలు కచ్చితంగా కనిపిస్తున్నాయి. తాజాగా ప్రధాని మోడీ చేసిన వెబ్ నార్ ప్రసంగమే అందుకు ఉదాహరణ. ఈ ప్రసంగాన్నే ఇపుడు గంటా శ్రీనివాసరావు కూడా నొక్కి వక్కాణిస్తూ పదవులు పట్టుకుని వేళ్లాడితే ఉక్కు ఇక తుక్కుకు కూడా మిగలదు అంటూ హెచ్చరిస్తున్నారు. తాను రాజీనామా చేశాను, తనతో పాటుగా అంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తే కేంద్రం దిగి వస్తుందని కూడా ఆయన చెబుతున్నారు. పదవీ వ్యామోహంతో నేతలు ఉంటే మాత్రం ఉక్కు నగరం విశాఖ ప్రతిష్ట మంటగలిసిపోవడం ఖాయమని కూడా గంటా శ్రీనివాసరావు బిగ్ సౌండ్ చేస్తున్నారు. విశాఖ సహా ఉత్తరాంధ్రా జిల్లాలకు చెందిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు అంతా రాజీనామా బాట పట్టాలని గంటా శ్రీనివాసరావు ఇస్తున్న పిలుపుతో అటు అధికార పక్షం వైసీపీకి, ఇటు ప్రతిపక్షం టీడీపీకి కూడా ముచ్చెమటలు పోస్తున్నాయట. ఈ మూడు జిల్లాల్లో కేవలం ఆరుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ మాత్రమే టీడీపీకి ఉన్నారు. అందులో విశాఖ సౌత్ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వైసీపీలో చేరిపోయారు. మరో వైపు గంటా శ్రీనివాసరావు రాజీనామా చేశారు. ఈ లెక్కన చూస్తే నలుగురే టీడీపీ ఎమ్మెల్యేలు ఎంపీ ఉంటారన్న మాట. మరి మిగిలిన వారంతా వైసీపీకి చెందిన వారే. దాంతో వైసీపీకి ఇది ప్రాణ సంకటంగా మారుతోంది అంటున్నారు. గంటా శ్రీనివాసరావు ఇలా డిమాండ్ చేస్తున్నారు అంటే ఆయన వెనక టీడీపీ హై కమాండ్ ఉండి ఆట ఆడిస్తోందా అన్న అనుమానాలను కూడా వైసీపీ పెద్దలు వ్యక్తం చేస్తున్నారు. గంటా శ్రీనివాసరావు రాజీనామా డిమాండ్లను వైసీపీ కొట్టిపారేస్తోంది. రాజీనామాలతో ఏమీ జరగదు అంటోంది. చట్ట సభల్లో ఉండి గొంతు వినిపించడం ద్వారానే ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకోగలమని కూడా చెబుతోంది. అదే సమయంలో తాము ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం కానీయమని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేస్తున్నారు. మరి గంటా శ్రీనివాసరావు రోజు రోజుకూ గొంతు పెంచుతున్నారు. ఇవాళ కాకపోయినా రేపు అయినా ఈ ఉక్కు సెగ వైసీపీకి గట్టిగా తగిలితే పదవులు గోవిందాయేనా అన్న మాట పార్టీలో వినిపిస్తోంది.

# వంగవీటి రాధా యాక్టివ్



**విజయవాడ, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** మున్సిపల్ ఎన్నికలు వచ్చి కొందరు నేతలను యాక్టివ్ చేశాయి. అయితే ఈ ప్రభావం వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఎలా మారుతుందన్నది ఆసక్తికరంగా మారింది. విజయవాడలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా తిరిగి యాక్టివ్ అయ్యారు. దాదాపు ఇరవై నెలలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వంగవీటి రాధా మున్సిపల్ ఎన్నికల వేళ మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుండటం చర్చనీయాంశమైంది. అయితే భవిష్యత్ లో ఇది చంద్రబాబుకు తలనొప్పిగా మారనుందన్న చర్చ జరుగుతోంది.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారేశారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన కనీసం పోటీ చేయని పరిస్థితి. టీడీపీకి మద్దతుగా ప్రచారం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే వంగవీటి రాధా ఖచ్చితంగా ఎమ్మెల్సీ అయ్యేవారు. ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా లేదు. దీంతో ఆయన ఇరవై నెలలుగా పార్టీ విషయాలకు దూరంగా ఉంటున్నారు. కేవలం అమరావతిలో ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతుగా వంగవీటి రాధా రెండు, మూడు సార్లు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అయితే ఇప్పుడు బెజవాడ కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో వంగవీటి రాధా కీలకంగా మారారు. ఆయన పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు కూడా హాజరయ్యారు. అయితే విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తన పట్టుపోకుండా ఉండేందుకే వంగవీటి రాధా యాక్టివ్ అయినట్లు చెబుతున్నారు. తొలినుంచి వంగవీటి రాధాకు సెంట్రల్ నియోజకవర్గంపైనే మక్కువ ఎక్కువ. ఇక్కడ టీడీపీ ఇన్ ఛార్జిగా బోండా ఉమామహేశ్వరరావు ఉన్నారు. గత ఎన్నికల్లోనూ బోండా ఉమ స్వల్ప ఓట్ల తేడాతోనే ఓటమి పాలయ్యారు.బోండా ఉమను కాదని చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం టిక్కెట్ ను వంగవీటి రాధాకు ఇచ్చే అవకాశం లేదు. తనకు టీడీపీ టిక్కెట్ రాకపోయినా ఈసారి జనసేన నుంచి పోటీ చేయాలని వంగవీటిరాధా భావిస్తున్నట్లు తెలిసింది. అందుకే ఆయన మున్సిపల్ ఎన్నికల వేళ యాక్టివ్ అయ్యారంటున్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో ఉన్న 21 వార్డుల్లో టీడీపీ లేదా జనసేన అభ్యర్థులను గెలిపించాలని వంగవీటి రాధా పిలుపునివ్వడం చర్చనీయాంశమైంది. వంగవీటి రాధా సెంట్రల్ నియోజకవర్గాన్ని వదులుకునేందుకు సిద్ధంగా లేరన్నది స్పష?టమవుతుంది. దీంతో వచ్చే ఎన్నికల్లో పార్టీ మారైనా వంగవీటి రాధా సెంట్రల్ నుంచి పోటీ చేసే అవకాశాలున్నాయి.

# బాంబు పేల్చిన పెద్దిరెడ్డి



**తిరుపతి, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఆయన సీనియర్ మోస్ట్ పొలిటీషియన్. వైఎస్సార్, చంద్రబాబులకు సమకాలీనుడైన రాజకీయ నాయకుడు. జగన్ ఆయనకు బాగా జూనియర్, కుమారుడి వరసకు వస్తారు. అయినా రాజకీయాల్లో సీనియారిటీలు పనిచేయవు. లక్ ఉంటేనే నక్కను తొక్కుతారు. దాంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనకు ఇంతే ప్రాప్తం అని ఇప్పటిదాకా రాజకీయంగా సరిపెట్టుకుంటూ వచ్చారు. ఆయన వైఎస్సార్ తో కలసి పనిచేశారు. జగన్ తోనూ పనిచేస్తున్నారు. కానీ ఆయనకు తన సీనియారిటీ ఇపుడు బాగా ఎక్కువగా గుర్తుకువస్తున్నట్లుగా ఉంది.జగన్ ఏదైనా కారణాల వల్ల జైలుకు పోతే ఆయన ప్లేస్ లో ముఖ్యామంత్రి అయ్యేది పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డేనని ఆ మధ్యన మీడియా ఒక్క లెక్కన కోడై కూసింది. దానికి తోడు అన్నట్లుగా జగన్ కూడా పెద్దిరెడ్డికి అటు పార్టీలోనూ ఇటు ప్రభుత్వంలోనూ పెద్ద పీట వేస్తూ వచ్చారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత జిల్లా చిత్తూరులో మరో నేత వేలూ కాలూ పెట్టే చాన్సే లేదు. ఆ మాటకు వస్తే జగన్ కూడా పెద్దిరెడ్డిని కాదని అక్కడ ఏమీ చేయలేరు అని చెబుతారు. అంతలా హవా చాటుకుం టూ వస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాజాగా అన్న మాట వైసీపీ రాజకీయాల్లో పెద్ద సంచలనమే అయింది.నేనే సీఎం అయితే అంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాజాగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్ద బాంబునే పేల్చారు. నేను జగన్ మాదిరిగా మౌనంగా ఉండను, మడి కట్టుకుని కూర్చోను. నేనే సీం అయి ఉంటే టీడీపీ మొత్తాన్ని అవతలకు లాగి పారేస్తాను. ఆ పార్టీకి ఎమ్మెల్యేలు ఎవరినీ మిగలనీయను. ఒక్క చంద్రబాబే టీడీపీలో ఉంటాడు అంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన హాట్ కామెంట్స్ ఇపుడు చర్చకు తావిస్తున్నాయి. పెద్దిరెడ్డి ఏ ఉద్దేశ్యంతో అన్నారో తెలియదు కానీ నేనే సీఎం అయి ఉంటే అన్న మాటే పొలిటికల్ గా బిగ్ సౌండ్ చేస్తోంది.నాలిక మీద మాటలు వచ్చాయంటే మనసులో అభిప్రాయం ఉండే ఉంటుందని కూడా అంటున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని చూసి జగన్ జాగ్రత్త పడాలని గతంలోనే ఆ పార్టీలో చాలా మంది గుసగుసలాడేవారు. ఆ మధ్యన జగన్ సైతం పెద్దిరెడ్డి, మిధున్ రెడ్డిలకు ప్రాధాన్యత తగ్గించారని వినిపించింది. కానీ రాజకీయ అవసరాల కోసం ఆయన మళ్ళీ దగ్గరకు తీశారని చెబుతారు. ఇవన్నీ ప్రచారంలో ఉన్నవే. అయితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చంద్రబాబుని విమర్శించే దూకుడులో అలా అన్నారని అంటున్నారు. జగన్ మంచివాడు కాబట్టే బాబు ఇప్పటికీ తన ఎమ్మెల్యేలతో అలా మిగిలిపోయాడు, నేను కనుక సీఎం అయితే బాబుకు ఎమ్మెల్యేలే లేకుండా చేసేవాడిని అన్న ఉద్దేశ్యంతో అన్నారని అంటున్నారు. అది అలా అన్నా కూడా జగన్ మంచితనం కంటే రాజకీయ చేతగానితనం గురించే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇండైరెక్ట్ గా కామెంట్ చేసినట్లుగా ఉందని అంటున్నారు. ఎందుకంటే రాజకీయాల్లో మంచితనాలకు తావు లేదు కాబట్టి. మొత్తానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేనే సీఎం అయి ఉంటే అన్న మాట మాత్రం ఇపుడు బాగా వైరల్ అవుతోంది మరి.

# కుప్పంలో వరుస తప్పిదాలు

**తిరుపతి, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** కుప్పం. ఈ పేరు వింటే తెలుగుదేశం శ్రేణులకు ఒక రకమైన ఉత్తేజం కలుగుతుంది. ఇక్కడ నుంచే టీడీపీ అధినేత చంద్రబాబు ఏడుసార్లు పోటీ చేసి ఎదురులేని నేతగా నిలిచారు. తొలిసారి కుప్పం నుంచి 1989లో పోటీ చేస్తే చంద్రబాబు నాటి అసెంబ్లీలో అపోజిషన్ లీడర్ గా రాష్ట్రవ్యాప్తంగా ఎదిగారు. 1994లో పోటీ చేస్తే కీలకమైన రెవిన్యూ, ఆర్థిక శాఖ మంత్రిత్వ శాఖలను చేపట్టారు. ఆ మీదట ఎనిమిది నెలలు తిరగకుండానే ఏపీకి సీఎం కూడా అయ్యారు. అది లగాయితూ చంద్రబాబు ముమ్మారు సీఎం గా మరో మూడు సార్లు ప్రతిపక్ష నాయకుడిగా రాణిస్తున్నారు. తాము ఓటేసి గెలిపించిన చంద్రబాబు ఏపీలోనూ, జాతీయ స్థాయిలోనూ వెలుగొందడం కుప్పం వాసులకు కూడా ఆనందం కలిగించే విషయమే. అటువంటి కుప్పం ఒక్కసారిగా ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంది. చంద్రబాబు అంతటి నాయకుడు 2019లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తే తొలి రెండు రౌండ్లూ వెనకబడడం అప్పట్లోనే సంచలనం అయింది. ఇక ఆ తరువాత చూస్తే పంచాయతీ ఎన్నికల్లో అతి పెద్ద బొక్క పడిపోయింది. ఏకంగా 88 పంచాయతీలకు గానూ 74 వైసీపీ పరం అయ్యాయి అంటే చంద్రబాబుకు, ఆయన పార్టీ టీడీపీకి కూసాలు మొత్తం కదిలిపోయినట్లే అయ్యాయి. ఇక పంచాయతీ ఎన్నికల ఫలితాల తరువాత కుప్పంలో ఏం జరిగిందో అని కంగారు పడి హడావుడిగా పరుగులు తీశారు చంద్రబాబు. మూడు రోజుల పాటు ఆయన సొంత నియోజకవర్గంలో టూర్ చేశారు. అయితే చంద్రబాబుకు ఈసారి అనూహ్యమైన పరిణామాలే ఎదురయ్యాయని చెప్పాలి. కుప్పంలో ఎక్కడ చూసినా సినీ నటుడు జూనియర్ ఎన్టీయార్ ఫ్లెక్సీలు కనిపించాయి. అంతే కాదు బాబు ప్రసంగానికి అడ్డు తగులుతూ జై జూనియర్ ఎన్టీయార్ నినాదాలూ వినిపించాయి. జూనియర్ ని తీసుకువచ్చి ప్రచారం చేయించాలని ఆయనకు ఓటేసి ఆదరించిన ప్రియమైన కుప్పం వాసులు కోరడం నిజంగా చంద్రబాబుకు షాక్ లాంటి పరిణామమే. తాను ఉన్నాను అని ధైర్యం చెబుదామని చంద్రబాబు కుప్పం టూర్ చేస్తే పార్టీ క్యాడర్ రివర్స్ లో బాబుకు గాలి తీసేసింది. చంద్రబాబు ఎదురుగానే జూనియర్ నామస్మరణ చేయడం అంటే బాబు అవుట్ డేటెడ్ అని చెప్పకనే చెప్పేసినట్లే కదా. అంతే కాదు, లోకేష్ ని ఫ్యూచర్ లీడర్ గా టీడీపీలో అసలు ఒప్పుకోవడంలేదు అన్నది కూడా అర్థమైపోతోంది కదా. చంద్రబాబు తెలివిగా నందమూరి వంశాన్ని తప్పించి నారా వారికి తెలుగుదేశాన్ని స్థిరం చేశారు. తన వరకూ నాయకత్వ లక్షణాలతో పార్టీని సమర్ధంగానే పాతికేళ్ళ పాటు నడిపారు. రెండు సార్లు అధికారంలోకి తెచ్చారు. ఇక యువ సీఎం జగన్ ముందు చంద్రబాబు కూడా సరిపోడని కుప్పం జనమే తీర్మానించడమే ఇక్కడ విశేషం. పైగా బాబుకు వయసు అయిపోయిందని, లోకేష్ నాయకత్వ పటిమ మీద డౌట్లు ఉన్నాయని కచ్చితమైన నిజాన్నే చంద్రబాబుకు ఎదురుపడి మరీ చెప్పారనుకోవాలి. మొత్తానికి కుప్పం జనాలూ, పార్టీ క్యాడర్ బాబుకు వినిపించిన భవిష్యత్తు వాణితో పాటు జూనియర్ కావాలని కోరిన తీరుతో టీడీపీలో కలి పుట్టిందని అంటున్నారు.

# బలమైన నేతగా ఎదుగుతున్న పవన్




**కాకినాడ, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** చిరంజీవి కంటే పవన్ కళ్యాణ్ అన్ని విధాలుగా అదృష్టవంతుడు అని చెప్పుకోవాలేమో. సినీ హీరోగా చిరంజీవి ఒక స్థాయికి రావడానికి ఎంతో కష్టపడ్డారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ అలా మెగాస్టార్ అనిపించుకోవడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. అదే పవన్ కళ్యాణ్ సినీ హీరోగా ఎంట్రీవే కేరాఫ్ మెగాస్టార్ గా సూపర్ గా సాగిపోయింది. ఇక పవన్ కి అప్పటికే మెగా ఫ్యాన్స్ పెట్టుబడిగా ఉన్నారు. వారితో పాటు తనకూ కొత్త ఫ్యాన్స్ ని సృష్టించుకుని పవర్ స్టార్ అయిపోయారు.ఇక రాజకీయాల విషయనికి వస్తే చిరంజీవి కాని కాలంలో ప్రజారాజ్యం పెట్టి అభాసుపాలు అయ్యారు. ఆ తరువాత రాజకీయ ఓపిక వ్యూహాలు లేకుండా కాంగ్రెస్ లో పార్టీని కలిపేశారు. దాంతో ముఖ్యమంత్రి కావాల్సిన చిరంజీవి కేంద్రంలో ఒక సహాయ మంత్రిగా రెండేళ్ళు పనిచేసి రిటైర్ కావాల్సివచ్చింది. అదే పవన్ కళ్యాణ్ ని తీసుకుంటే ఏమీ కాని చోట కూడా ఆయన ఏడేళ్ళుగా రాజకీయ నేతగా వెలిగిపోతున్నారు. 2014లో పార్టీ పెట్టినపుడు ఒక్కడుగా వచ్చిన పవన్ కళ్యాణ్ అయిదేళ్ల పాటు కేంద్రంలోని బీజేపీ, ఏపీలో టీడీపీ నుంచి రాచ మర్యాదలు అందుకుంటూ పొలిటికల్ చరిష్మాను నిండుగా అనుభవించారు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి రెండు చోట్లా ఓడినా కూడా పవన్ రాజకీయానికి ఎక్కడా బ్రేకులు లేకుండా కథ ముందుకు సాగిపోవడమే విచిత్రం.ఉమ్మడి ఏపీగా ఉండి ఉంటే ఈపాటికి పవన్ కళ్యాణ్ లాంటి పార్టీలన్నీ చాప చుట్టేయాల్సిందే. విభజన ఏపీ కాబట్టి రాజకీయంగా బాగా స్పేస్ దొరుకుతోంది. దానికి తోడు కొత్త రాష్ట్రం కావడంతో అష్ట కష్టాలు ఏపీని చుట్టుముట్టి ఉన్నాయి. ఎంతో అనుభవశాలి అనుకున్న చంద్రబాబునే విభజన పాపాలూ శాపాలు నిండా ముంచేశాయి. ఇపుడు జగన్ వల్ల కూడా ఏపీ స్టీరింగ్ తిప్పడం కావడంలేదు. బహుశా ఇదే పవన్ కళ్యాణ్ పార్టీని పదిలంగా ఉంచుతోంది అనుకోవాలి. జనాలు టీడీపీని వైసీపీకి చూసేశారు. తనకూ ఒక చాన్స్ ఇస్తారు అన్న నమ్మకమే పవన్ పార్టీని అలా నిలబెట్టేస్తోంది అన్న విశ్లేషణలు ఉన్నాయి.ఇక పవన్ కళ్యాణ్ ఇప్పటికి బాగానే రాజకీయం నేర్చేశారు. కొన్ని పార్టీలతో తాను జట్టు కట్టారు, మరి కొన్ని పార్టీలు తనతో జట్టు కట్టాయి. ఇలా ఏపీలో రాజకీయం మాత్రం పవన్ కి బాగానే అర్థమైపోయింది. కుల రాజకీయాలతో నిండిన ఏపీలో పవన్ కూడా కాపు కార్డు తీశారు. ఈ మధ్య ఆయన మాజీ మంత్రి సీనియర్ నేత చేగొండి హరి రామజోగయ్యతో పాటు కాపు పెద్దలతో పెట్టిన మీటింగ్ ఫలితాలు ఫ్రెష్ గా పంచాయతీ ఎన్నికల్లో కనిపించాయి. గోదావరి జిల్లాలో జనసేన బాగానే ఉనికి చాటుకుంది. ఇదే ఊపులో స్థానిక ఎన్నికల్లో కూడా కాపుల అండతో దూసుకుపోతే చాలు సార్వత్రిక ఎన్నికల నాటికి కొంతైనా రాజకీయ పునాది ఏర్పడుతుంది అని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారుట. పవన్ ఇచ్చిన పిలుపుని అందుకుని కాపులు జనసేనకు టర్న్ అయిన సన్నివేశం ఏపీ రాజకీయాల్లో ఇపుడు కనిపిస్తోంది. ఇక వారిని అట్టిపెట్టుకుని పవన్ చేయాల్సిన రాజకీయ మంత్రాంగం చేసుకుంటే 2024 ఎన్నికల నాటికి ఏపీలో ఒక బలమైన ఫోర్స్ గా తయారవుతారు అని రాజకీయ మేధావుల నుంచి వినిపిస్తున్న మాట. మొత్తానికి పవన్ ఇష్టం లేకుండా సినీ హీరో అయ్యాడు. పెద్దగా కష్టపడకుండా రాజకీయాల్లోనూ హీరోగా అవుతున్నాడు అనుకోవాలేమో.

# బలపడుతున్న ప్రతిపక్షాలు... కిం కర్తవ్యం

**విజయవాడ, మార్చి 11, (ప్రజాపాలన ప్రతినిధి) :** వైసీపీకి ఇప్పుడేంటి.. రాహుకాలం వచ్చి చానాళ్లవుతుంది అనే వాళ్లున్నారు. అసలు ప్రతి పక్షం అంత బలంగా ఉంది అన్నది ఎవరూ అనే వాళ్లూ ఉన్నారు. మాకూ అంత శాతం ఓట్లు వచ్చాయని ఒకరు.. ఇంత శాతం వచ్చాయని ఇంకొకరు.. ఇలా ఏపీలో ఎవరూ క్లారిటీ ఇవ్వడం లేదు. పంచాయితీ ఎన్నికల్లో ఎవరి బలం ఎంతో హండ్రెడ్ పర్సంట్ క్లారిటీ అయితే లేదు. ఇక ఈసారి మాత్రం క్లారిటీ రానుంది. మున్సిపల్ ఎన్నికల్లో సమ్ థింగ్ ఏదో జరగబోతున్నట్లే కనిపిస్తోంది.ఏపీలో జరగబోతున్న కార్పొరేషన్ ఎన్నికలకి అంతా సెట్ రైట్ అయింది. రెండు రోజుల్లో ఎన్నికలకి అంతా రెడీ. ఈ టైంలో.. ప్రతి పక్షాలు స్పీడ్ పెంచాయి. ఆల్రెడీ ఈసారి ప్రచారం మీద ఎక్కువ ఫోకస్ చేశాయి. పంచాయితీ ఎన్నికల్లో వచ్చిన పాజిటివ్ రిజల్ట్ తో దూసుకెళ్తున్నాయి అని చెప్పొచ్చు. ఏ ప్రభుత్వానికి అయినా వ్యతిరేకత కామన్ కదా.. ఆ వ్యతిరేకత వైసీపీ విషయంలో మరికాస్త ఎక్కువే అని చెప్పొచ్చు.. ఇప్పుడు అదే వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి ప్రతి పక్షాలు. టీడీపీ అయితే ఈ విషయంలో స్పీడ్ బానే పెంచింది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. నందమూరి బాలక్రిష్ణ, నారా లోకేశ్ లో ప్రచారంలో పంచులతో ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. ప్రభుత్వం చేసిన.. చేస్తోన్న తప్పులను జనాలకి తెలియజేసే విషయంలో మరికాస్త సక్సెస్ అయినట్లే కనిపిస్తుంది. ఈ రిజల్ట్ మున్సిపల్ ఎన్నికల రిజల్ట్ లో కనిపిస్తోంది అనేది.. టీడీపీ నమ్మకం.ఇక బీజేపీ, జనసేనలు కూడా స్పీడ్ పెంచాయి. యాక్చువల్ గా అయితే.. బీజేపీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడం కష్టంగానే ఉంది. కేంద్రం తెచ్చిన పాలసీలతో ప్రాబ్లమ్ వచ్చి పడింది. ముఖ్యంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయాలనే నిర్ణయంతో ఎక్కువ ప్రాబ్లమ్ అయింది. కానీ.. జనసేన మాత్రం గతంలో కంటే.. ఎక్కువ హుషారుగా ఉంది. పంచాయితీ ఎన్నికల్లో 27 శాతం ఓట్లు వచ్చాయి అంటున్న జనసేన.. సీట్లు కూడా బానే రావడంతో దూకుడు మీద ఉంది. రౌడీ రాజ్యానికి బ్రేకులేద్దాం అంటూ జనసైన్యానికి పిలుపునిచ్చారు పవన్ కళ్యాణ్, వైసీపీకి ఓట్లు వేయడం అంటే.. రౌడీ రాజ్యాన్ని ఎంకరేజ్ చేయడమే అంటున్నారు. తమ కూటమి అయిన.. బీజేపీ, జనసేన అభ్యర్థులకు ఓట్లు వేసి.. మన సత్తా చూపిద్దాం అంటున్నారు జనసేనాని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.



# రాజమౌళి- గీతా ఆర్ట్స్‌తో మహేష్ పాన్ ఇండియా ప్లాన్!




దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో సినిమా చేసేందుకు మహేష్ సంసిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆర్.ఆర్.ఆర్ తర్వాత మహేష్‌తో సినిమా చేసేందుకు రాజమౌళి లాక్ అయ్యారు. ఆ ఇద్దరి కాంబినేషన్ ని పెద్ద తెరపై చూడాలని అభిమానులు చాలా కాలంగా ఆసక్తిగా ఉన్నారు. నాలుగైదేళ్లుగా ఈ కాంబినేషన్ మూవీ త్వరలోనే సెట్స్ కెళుతుంది అంటూ ప్రచారం సాగినా ఇప్పటివరకూ వీలు పడనేలేదు. ఇటీవలే మహేష్ తో సినిమా చేస్తున్నానని రాజమౌళి మరోసారి అధికారికంగా ధృవీకరించారు. తాజాగా మహేశ్ -రాజమౌళి పాన్ ఇండియా సినిమా పట్టాలెక్కనుందని మరోమారు గుసగుసలు వేడెక్కించేస్తున్నాయ్. రాజమౌళిని రంగంలోకి దించేందుకు గీతా ఆర్ట్స్ సంస్థ సన్నాహకాల్లో ఉందని చెబుతున్నారు. సర్కార్ వారి పాట తరువాత మహేశ్ నటించే సినిమా ఇదేనని టాక్ బలంగా వినిపిస్తోంది. అయితే ఇది పౌరాణిక కాన్సెప్టుతోనేనా? మహేష్ శ్రీరాముడిగా నటిస్తున్నారా? అన్న డౌట్ రైజ్ అవుతోంది. అల్లు బాస్ చాలా కాలంగా రామాయణం తెరకెక్కించే యోచనతో ఉన్నారు. ఇందులో మహేష్ శ్రీరాముడిగా నటించే వీలుందని ఇంతకుముందు ప్రచారమైంది. హృతిక్ పేరు కూడా ఒక ఆప్షన్ గా వినిపించింది. అయితే దీనిపై ఇంకా అభిమానుల్లో ఎన్నో సందిగ్ధతలు అలానే ఉన్నాయి. తాజా సన్నివేశం చూస్తుంటే.. మహేష్ నటించబోయేది పురాణేతిహాసం రామాయణ కథలోనేనా? అన్నది తేలాల్సి ఉంది. దీనిపై అల్లు బాస్ కానీ.. రాజమౌళి కానీ అధికారికంగా ఏదైనా హింట్ ఇస్తారేమో చూడాలి. కనీసం నమ్రత మహేష్ అయినా సోషల్ మీడియాల్లో ఏదైనా లీక్ ఇస్తారేమో వేచి చూడాలి.

# ప్రభాస్ 21.. ఆర్ఆర్ఆర్‌ని మించి పాన్ వరల్డ్ షేకయ్యేలా!



డార్లింగ్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఓవైపు ఆదిపురుష్ 3డి.. మరోవైపు సలార్ చిత్రాల షూటింగులకు ఎటెండవుతున్నాడు. ఈలోగానే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో అశ్వనిదత్ నిర్మించే భారీ పాన్ వరల్డ్ సినిమా కోసం ప్రిపరేషన్స్ సాగిస్తున్నాడు. జూన్ నుంచి ఈ భారీ సైన్స్ ఫిక్షన్ సినిమాని పట్టాలెక్కించాలన్నది దర్శకనిర్మాతల ప్లాన్. ప్రభాస్ కెరీర్ 21 వ చిత్రమిది. ఈ సినిమాని దేశచరిత్రలోనే నభూతోనభవిష్యతి అన్న తీరుగా తెరకెక్కించాలన్నది అశ్వనిదత్ ప్లాన్. ఇది ఒక రకంగా సైన్స్ ఫిక్షన్ జోడించిన సూపర్ హీరో చిత్రం. ప్రభాస్ కెరర్ లో తొలి సూపర్ హీరో చిత్రంగానూ రికార్డులకెక్కనుంది. టాలీవుడ్ అగ్ర బ్యానర్ వైజయంతి మూవీస్ 50వ సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ సినిమా కాస్టింగ్ సహా ప్రతిదీ ఇటీవల హాట్ టాపిక్ గా మారాయి. ఇందులో దీపిక పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. బిగ్ బి అమితాబ్ బచ్చన్ ఓ కీలక పాత్రను పోషించనున్నారు. ఆ ఇద్దరి చేరికతో భారీ పాన్ వరల్డ్ అప్పీల్ కనిపిస్తోందన్న టాక్ ట్రేడ్ లోనూ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. నిర్మాత అశ్విని దత్ ఈ చిత్రాన్ని దాదాపు 400 కోట్ల బడ్జెట్ తో మునుపెన్నడూ చూడని గొప్ప విజువల్ వండర్ గా ఈ మూవీని తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. భారతదేశంలో ఇప్పటి వరకు చేసిన అత్యంత కాస్ట్ లీ చిత్రాల వరుసలో ఒకటిగా నిలవనుందని తెలుస్తోంది. ఇండియన్ సినిమా హిస్టరీలో 2.0 దాదాపు 450కోట్ల బడ్జెట్ తో అత్యంత కాస్ట్ లీ చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత ఆర్.ఆర్.ఆర్ చిత్రాన్ని 350కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారని ప్రచారమవుతోంది. కానీ ఇప్పుడు ఆర్.ఆర్.ఆర్ ని మించి ప్రభాస్ 21 కోసం ఖర్చు చేయనున్నారు. ఇంతకుముందు ప్రభాస్ నటించిన బాహుబలికి 250కోట్లు ఖర్చు చేయగా పార్ట్ 2 ని 300కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారని ప్రచారమైంది. వాటన్నిటినీ మించి ప్రభాస్ 21 కోసం ఖర్చు చేస్తుండడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దేశవిదేశాల్లో ప్రభాస్ కి వీరాభిమానులున్నారు. అతడికి హిందీ మార్కెట్ పరంగా బోలెడంత క్రేజు ఉంది. అమితాబ్ – దీపికకు పాన్ వరల్డ్ అప్పీల్ ఉంది కాబట్టి రిటర్న్ రప్పించడం పెద్ద కష్టమేమీ కాదని అంచనా వేస్తున్నారు.

# స్టైలిష్ స్టార్ షూ బడ్జెట్‌తో కొత్త బైక్ ఈజీగా కొనేయొచ్చు!





స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సెలెక్షన్స్ అండ్ స్టైలింగ్ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనే లేదు. అతడు అన్నివేళలా అభిమానుల్లో హాట్ డిబేట్ కి కారణమవుతుంటారు. ఇంతకుముందు నిహారిక కొణిదెల వివాహ మహోత్సవంలో అతడి స్టైలిష్ లుక్ ప్రత్యేకంగా చర్చకు వచ్చింది. డ్రెస్ సెలెక్షన్ సహా హెయిర్ డిజైనింగ్ ఎంపిక చేసుకున్న షూస్ .. వాచ్ ప్రతిదీ డిబేటే. పెళ్లి వేదిక వద్ద షో స్టాపర్ గా నిలిచారంటే అతిశయోక్తి కాదు. మెగా ఇంట ఫ్యామిలీ ఫంక్షన్లు ఈవెంట్లలోనూ స్టైలిష్ లుక్ తో కనిపిస్తుంటారు బన్ని. ఇప్పుడు మరోసారి అతడి స్టైల్ గురించి యువతరంలో ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇటీవల చావు కబురు చల్లగా ఈవెంట్లో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ వెరీ స్పెషల్ లుక్ తో ప్రత్యక్షమయ్యారు. అతడి స్టైల్ .. హెయిర్ డిజైన్ .. ఎంపిక చేసుకున్న వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ లుక్.. కాంబినేషన్ స్నీకర్ షూస్ ప్రతిదీ వేదిక వద్ద హైలైట్ అయ్యాయి. పొడవాటి గిరజాల జుత్తు.. గుబురు గడ్డంతో పుష్ప లుక్ ఎలివేట్ అయ్యింది అక్కడ. అలా స్టైల్ గా కాలిపై కాలు వేసుకుని స్టైలిస్తూ కూచున్న బన్నీని పరిశీలిస్తే.. ముఖ్యంగా అతడు ఎంపిక చేసుకున్న ఆ స్నీకర్స్ పై నుంచి కళ్లు తిప్పుకోవడం కష్టమే. ఇది ఇంతకీ ఏ బ్రాండ్ ? అంటే.. బాలెన్సియాగా స్పీడ్ స్నీకర్స్ అని డీకోడ్ చేశాం. ఇంతకీ ఈ బ్రాండ్ ఖరీదు ఎంతో తెలుసా? .. తెలిస్తే షాక్ తింటారు. ఆ స్నీకర్ ధర: – 45 745 USD (అమెరికా డాలర్లు). ఇండియా కరెన్సీలో సుమారు వెళ. 54318 రూపాయలు. బన్ని షూ కోసం పెట్టిన బడ్జెట్ తో బజాజ్ లేదా టీవీఎస్ బ్రాండ్ లో–ఎండ్ బైక్ ఒకటి కొనేయొచ్చు ఈజీగా.

# మనోహరి దెబ్బకు ఎయిర్ పోర్ట్ షేక్





మలైకా తర్వాత బాలీవుడ్ లో అంతకుమించి...! అని నిరూపిస్తోంది నోరా ఫతేహి. వరుసగా చార్ట్ బస్టర్ సాంగ్స్ తో దుమ్ము రేపుతోంది. ఇంతకుముందు బాహుబలిలో మనోహరి గీతానికి అదిరిపోయే నృత్యాలు చేసింది. నోరా ఆ ఒక్క పాటతో డార్లింగ్ అభిమానుల గుండెల్లో గుడి కట్టుకుంది. ఇటీవల బాలీవుడ్ లో వరుస ఐటెమ్ నంబర్లతో అగ్గి రాజేస్తోంది. ఓ సాఖి సాఖి.. చోర్ దేంగే.. దిల్ బర్.. నాచ్ మేరా రాణి.. గర్మీ.. ఇవన్నీ చార్ట్ బస్టర్ నంబర్లు. మొన్ననే నోరా ఓ రొమాంటిక్ నంబర్ తో నోరా యూట్యూబ్ ని షేక్ చేసింది. ఇక ఇదే హుషారులో ఈ భామ వరస రియాలిటీ షోలతో పాటు సినిమాలతోనూ బిజీ అయిపోతోంది. లేటెస్ట్ గా ఓ ఎయిర్ పోర్ట్ నుంచి వస్తూ కెమెరా కంటికి చిక్కిందిలా. టాప్ టు బాటమ్ వైట్ అండ్ వైట్ లుక్ లో నోరా అగ్గి రాజేసింది. విమానాశ్రయంలో యూత్ కి కంటికి కునుకుపట్టనివ్వని ట్రీట్ ఇచ్చింది నోరా. తెల్లటి క్రాప్ టాప్ లో అదరగొట్టింది. అక్కడ కళ్లన్నీ ఈ అమ్మడిపైనే. నోరా ఫతేహి చిక్ క్రాప్ టాప్స్ ఫ్యాషన్‌లో స్పెషలిస్ట్. ఇలా స్పెషల్ ఫ్యాషన్ కోటీన్ ధరించి అన్ని కళ్ళు తననే అతుక్కుపోయాయంటే అతిశయోక్తి కాదు. పెన్సిల్ స్కర్ట్ తో ఎద అందాల్ని ఎలివేట్ చేసే బ్రాలెట్ లో కనిపించింది నోరా. ఆవెం భుజాలపై మ్యాచింగ్ బ్లేజర్ .. టాన్ టోన్డ్ డిజైనర్ హ్యాండ్ బ్యాగ్ .. లేతరంగు సన్ గ్లాస్ తో వ్వావ్ అనిపించింది. కాలికి ఆ కాంబినేషన్ హై హీల్స్ లుక్ ని మరింత హైలైట్ చేశాయనే చెప్పాలి. ప్రస్తుతం ఈ ఫోటో యువతరంలో వైరల్ గా మారింది.

# ఉపవాస జాగారాలే కాదు ఇలా తపమాచరించాలి!



సంక్రాంతి తర్వాత వచ్చే పండగల లో ముఖ్యమైనది మహాశివరాత్రి. ఈ రోజున అర్ధరాత్రి 12 గంటలకు జ్యోతి స్వరూపుడైన శివుడు లింగ రూపంలో దర్శనమిచ్చే పవిత్ర పర్వదిన కాలం. శివరాత్రి రోజు పగలంతా ఉపవాసం ఉండి.... దైవ చింతన గావిస్తూ రాత్రి సమయంలో శివుడి అనుగ్రహం కోసం నిదర పోకుండా (జాగరణ) మేలుకొని భక్తిశ్రద్ధలతో అభిషేకాలు పూజలు భజనలు చేస్తారు. సామాన్యులే కాదు.. సెలబ్రిటీ ప్రపంచం లోనూ మహాశివరాత్రికి ఎంతో ప్రాధాన్యత ఉంది. నేడు చాలామంది టాలీవుడ్ ప్రముఖులు తమ ఇండ్లలో ఉపవాస దీక్షలతో పాటు జాగారానికి సిద్ధమవుతున్నారు. ఇక ఉత్తరాది నుంచి వచ్చి తెలుగు చిత్రసీమలో అవకాశాలు అందు కుంటున్న మాళవిక శర్మ కూడా పరమ శివభక్తురాలు అనేందుకు ఇదిగో ఇదే సాక్ష్యం. మాళవిక నేటి రాత్రి జాగారానికి సిద్ధమవుతు న్నారు. శివనామస్మరణతో పాటు పూజలు పునస్కారాలు అభిషేకాలతో రేయంతా భక్తి శ్రద్ధలతో శివుని సేవలో నిమగ్నం కానున్నారు. అంతకుముందే నేడు శివాలయానికి వెళ్లి పూజలాచరించిన మాళవిక ఎంతో సాంప్రదాయ బద్ధంగా ఇలా పట్టు చీరలో దర్శనమిచ్చారు. ఎర్రని కంచి పట్టు చీరలో దేవతనే తలపి స్తోంది మాళవిక. ఆ అందమైన శిరోజాల్ని అలా స్వేచ్ఛగా గాలికి వదిలేసి ఇదిగో ఇలా శివుని గుడి లోనే తపమాచరిసా్తూ కనిపించారు. ఆ నుదుటిన పసుపు కుంకుమలతో బొట్టును తీర్చిదిద్ది పార్వతినే తలపిస్తోంది. మనలో సామర్థ్యాన్ని గుర్తు చేసి విజయానికి దోహదం చేసే దేవుడు పరమశివుడు. జై శివ శంకర్.. అంటూ క్యాప్షన్ ని జోడిం చారు ఈ ఫోటోలకు. మాళవిక ఇటీవలే రామ్ సరసన రెడ్ అనే చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. తదుపరి వరుసగా కథలు విని ఓకే చెప్పేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989